

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 146 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 6 జూన్ 2026 | వెల : 4/-

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా
# పూర్తిచేస్తాం



- బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై చర్చకు సిద్ధమా?
- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్
- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పాలమూరు గడ్డపై భవిష్యత్‌లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని శపథం
- కేసీఆర్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్

పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగురనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. గద్దెలు దిగాలి, దిమ్మెలు కూలాలి అని అన్నారు. పాలమూరు గడ్డపై భవిష్యత్?లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని అన్నారు. 30 నెలల కాంగ్రెస్ పాలన చెబితే రామాయణం, రాస్తే భారతం అవుతందన్నారు. కేసీఆర్ పదేళ్లపాలన, తన 30 నెలల పాలనపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. పాలనపై చర్చలో తాను ఓడితే క్షమామణ చెబుతానని రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ వద్ద బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాల్లో జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర సీఎంను అడుగుతామని, అవసరమైతే కడుగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాగైనా తుమ్మడిహట్టి వద్ద గోదావరిపై ప్రాణహిత- చేవెళ్ల కడతామన్నారు. గోదావరి - మిగతా3లో



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం



## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు
# భారీ వర్షాలు

- పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ
- తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్

రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్, - మిగతా3లో



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

## లాసెట్‌లో మావోయిస్టు
# మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు





## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

హైదరాబాద్

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా - మిగతా3లో



## పారిశ్రామిక వృద్ధాలతో
# రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

# కర్రెగుట్టల్లో ప్రగతి ‘పథాలు’

- చివరి దశకు చేరుకుంటున్న రహదారి నిర్మాణాలు
- అభయారణ్యంలో అభివృద్ధి పనులు వేగవంతం
- 28 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి
- ఎకో టూరిజంగానూ రూపొందించేందుకు ఏర్పాట్లు
- ఛత్తీస్‌గఢ్ నుంచీ 10 కిలోమీటర్ల రహదారి పనులతో రాకపోకలకు మార్గం సుగమం
- కర్రెగుట్టల్లో అభివృద్ధి పనులు



హైదరాబాద్

కర్రెగుట్టల పేరు వినగానే మావోయిస్టులకు కంచుకోట, దట్టమైన అటవీ ప్రాంతంగానే మదిలో మెదులుతుంది! తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇరు రాష్ట్రాల్లో ఈ దండకారణ్యం విస్తరించి ఉంది. సెలయేళ్లు, వాగులు, గుహలు, కొండలకు నిలయమైన ఈ ప్రదేశం ఎన్నో ఏళ్లుగా మావోయిస్టులకు పెట్టనికోటగా వర్ధిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టడం ద్వారా - మిగతా3లో

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని ఎద్దేవా చేసే నిరాశావాదులు గతంలో దేశాన్ని ఇతరులపై ఆధారపడేలా చేశారని మండిపడ్డారు. అలాగే, రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత 12 ఏళ్లుగా కాంగ్రెస్? గందరగోళం, అనిశ్చితిని సృష్టిస్తూ అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని, కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్? ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. శుక్రవారం గుజరాత్?లోని సూరత్?లో? పర్యటించిన మోదీ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు మాట్లాడారు. "ఇటీవల హిమాచల్‌లో కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. హిమాచల్?లో కాంగ్రెస్ దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారు. అంతకుముందు, హరియాణాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. అలాగే పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశాన్ని పంపారు. అరాచకం మధ్య అవకాశాల కోసం వెతికే కాంగ్రెస్ రాజకీయాలు ఇక సాగవు." అలాగే కర్ణాటకలోని రాజకీయ పరిస్థితులపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్? ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, అందుకే ఆ పార్టీ అక్కడ తమ ముఖ్యమంత్రిని మార్చాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం దేశాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని మోదీ అన్నారు. అందుకే దేశ ప్రజలు బీజేపీపై, దాని అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం ఉంచుతూ, పదేపదే బీజేపీని గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. "నేను ఇటీవల ఐదు దేశాల్లో పర్యటించాను. అక్కడ కూడా చర్చంతా బంగాల్ గురించే. బంగాల్, అసోం, పుదుచ్చేరిల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, ఎన్?డీఏలు భారీ మెజారిటీని సాధించాయి. ప్రజల మా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించారు" అని మోదీ పేర్కొన్నారు.



**ప్రపంచం సవాళ్లను భారత్ దీటుగా ఎదుర్కొంది!**

మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సంక్షోభం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థకు ఇంధన స్వయం సమృద్ధి ఎంత కీలకమో ప్రస్తుత ప్రపంచ సంక్షోభం చూపిస్తోందని మోదీ అన్నారు. అయితే, 2014 నుంచి దేశం తన సామర్థ్యాన్ని ఎలా పెంచుకుందో వివరించారు.

"ప్రపంచం సవాళ్ల దశ గుండా వెళుతోంది. ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోందని నేను కొంతకాలం క్రితం చెప్పాను. మొదట, కోవిడ్ వల్ల భారీ సంక్షోభం ఏర్పడింది. ఆ తర్వాత పలుచోట్ల యుద్ధాలు చెలరేగాయి, తీవ్రమైన ఇంధన సంక్షోభం యావత్ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. గ్యాస్ సరఫరా గొలుసులు కుప్పకూలుతున్నాయి. అయితే, ఈ ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, భారత్? స్థిరంగా, బలంగా నిల్చుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి చమురు, గ్యాస్ సరఫరాలను సమకూర్చుకున్నాం. మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను చారిత్రాత్మక స్థాయికి పెంచాం. ఈ నిలకడకు దేశ ప్రజల సమష్టి సంకల్పమే కారణం. ప్రతికూలతను ఎదుర్కోవడం దేశం ఎప్పుడో అధిగమించింది. ఇక్కడి పౌరులు కలలు, సంకల్పంతో నిండి ఉన్నారు. అయితే, వారి సంకల్పాన్ని వాస్తవంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశం సమష్టి సంకల్పం దృఢంగా ఉన్నప్పుడే అది ఏ లక్ష్యాన్నైనా సాధించగలదు" అని మోదీ స్పష్టం చేశారు.

# గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

గిల్గిత్-బాల్టిస్థాన్ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు నిర్వహించాలని పాక్ నిర్ణయించడంపై భారత్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అది భారతదేశ భూభాగమని, దానిని పాక్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిందని పేర్కొంది. పాక్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలు, రాజకీయ అణచివేత, ఆర్థిక దోపిడీ, స్వేచ్ఛను హరించడం లాంటివి ఆ దేశ అంతర్లీన ప్రాథమిక సమస్యలను దాచలేవని భారత్ తేల్చిచెప్పింది.

"పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిన భారత భూభాగమైన గిల్గిత్-బాల్టిస్థాన్‌లో జూన్ 7న సాధారణ ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టింది. దీనిపై భారత ప్రభుత్వం పాకిస్థాన్?కు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది."

"1947లో జమ్మూకశ్మీర్ భారతదేశంలో పూర్తిగా, చట్టబద్ధంగా విలీనం అయ్యింది. దీనితో గిల్గిత్-బాల్టిస్థాన్‌తో సహా జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలన్నీ భారతదేశంలో అంతర్భాగం అయ్యాయి. ఇవి భారత్‌తో విడదీయలేని భాగాలు" అని ఎంఈఏ పునరుద్ఘాటించింది. పాకిస్థాన్ చట్టవిరుద్ధ ఆక్రమణలో ఉన్న ప్రాంతాల్లో భౌతిక మార్పులు తీసుకురావడానికి చేసే ప్రయత్నాలు అన్నింటినీ భారత్? వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. కనుక పాకిస్థాన్ ఆ ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

**అది సరైన నిర్ణయమే!**

సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని



భారత్ మరోసారి సమర్థించుకుంది. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ ఒప్పందం సస్పెన్షన్?లోనే ఉంటుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్? మీడియా బ్రీఫింగ్?లో తెలిపారు. 2025 ఏప్రిల్?లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత 1960లో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, ఇది ఇకపైనా కొనసాగుతుందని అన్నారు.

'26 మంది భారత పౌరుల ప్రాణాలు తీసినందుకు నిరసనగా, ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 2025 మే నెలలో భారత్? ఆపరేషన్? సిందూర్? పేరిట సైనిక చర్య ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే సింధు జలాల ఒప్పందాన్ని హోల్డ్?లో పెట్టాలనే నిర్ణయాన్ని భారత్ తీసుకుంది. సరిహద్దులో ఉగ్రవాద కార్యకలాపాలకు పాక్? ఇస్తున్న మద్దతును పూర్తిగా నిలిపివేసేవరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ చేయమని' ఆయన నొక్కి చెప్పారు. ఇక చీనాబ్?, బియాస్ నదులపై భారత్ నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాక్ ఇటీవల చేసిన విమర్శలను రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. తుర్కియే విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, భారత్? అంతర్జాతీయ సంబంధాలు, చర్చలు దాని సొంత విదేశాంగ విధాన ప్రయోజనాల ఆధారంగా కొనసాగుతాయని జైస్వాల్? స్పష్టం చేశారు. ఇతర దేశాలు పాకిస్థాన్?తో సంబంధాలు కొనసాగించడంపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అత్యంత ప్రధానమైనది అని ఆయన అన్నారు. కాగా, సింధు జలాల ఒప్పందం నిలిపివేత ప్రత్యక్ష ప్రభావం జమ్మూకశ్మీర్?లోని రాంబన్ జిల్లాలో ఉన్న బగ్లిహార్ డ్యామ్? వద్ద స్పష్టంగా కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేసి ఏడాదికిపైగా గడుస్తున్నా, ఈ డ్యామ్ గేట్లు ఇంకా మూసే ఉన్నాయి. ఈ ప్రాంతంలో భారత్? నీటి నిర్వహణ, జలవిద్యుత్? వ్యూహంలో వచ్చిన మార్పులను ఇది ఎత్తి చూపుతోంది. కాగా ఈ ఒప్పందంపై జరుగుతున్న చట్టపరమైన వివాదాలను కూడా విదేశాంగ శాఖ ప్రస్తావించింది. మాగ్జిమమ్? పాండేజ్?, ఒప్పంద విరమణపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్? 2026 మే 15న ఇచ్చిన తీర్పును భారత్? తిరస్కరించింది. తాము ఆ కోర్టును ఎప్పుడూ గుర్తించలేదని, దాని విధానాలు, నిర్ణయాలు ఏవీ చెల్లవని తేల్చిచెప్పింది. ఈ విధంగా భారత్? తన కఠినమైన దౌత్య, వ్యూహాత్మక వైఖరిని స్పష్టం చేస్తోంది.

# భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

ప్రముఖ టెక్నాలజీ కంపెనీ 'ఎయిర్‌ట్రంక్' భారతదేశంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం తెలిపారు. ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్? ఖుదాతో సమావేశమైన తర్వాత మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను అభివృద్ధి చేసే వ్యూహాన్ని, పెట్టుబడి ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

"భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అద్భుతమైన వేగంతో దూసుకుపోతోంది. ఎయిర్‌ట్రంక్ సంస్థ మన దేశంలో దాదాపు 30 బిలియన్ డాలర్లు (రూ.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా 5 గిగా వాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్?ను అభివృద్ధి చేయనుంది. భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టిన అతిపెద్ద పెట్టుబడుల్లో ఇది ఒకటి."

ఇలాంటి పెట్టుబడులు క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో ప్రపంచ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇవి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని, సప్లై చైన్‌కు మద్దతునిస్తాయని, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిని వేగవంతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు, దీని ద్వారా ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు ఎక్కువగా భారత్‌లోనే రూపుదిద్దుకుంటోందనే విషయం అవుతోందని అన్నారు.

**హైస్కేల్ డేటా సెంటర్**

ఎయిర్‌ట్రంక్ అనేది ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో క్లౌడ్, కంటెంట్, పెద్ద ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం ప్లాట్‌ఫారమ్‌లు సృష్టించే ఒక హైపర్‌స్కేల్ డేటా సెంటర్. ఈ సంస్థ సీఈఓ రాబిన్ ఖుదా మాట్లాడుతూ, 'భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ప్రధాని మోదీకి ఉన్న దూరదృష్టి, సాంకేతిక పెట్టుబడులకు ప్రపంచంలోనే అత్యంత



ఆకర్షణీయమైన గమ్యస్థానాల్లో ఒకటిగా ఇండియాను నిలబెట్టింది' అని అన్నారు. "గ్లోబల్ ఏఐ పవర్?హౌస్?గా ఎదగడానికి అవసరమైన ఆశయం, పరిధి, ప్రతిభ భారత్?కు ఉన్నాయి. ఈ విజన్?కు మద్దతుగా నిలవడానికి ఎయిర్?ట్రంక్? ఎంతో ఉత్సాహంగా ఉంది" అని ఆయన అన్నారు.

**భారత్‌లో అతిపెద్ద పెట్టుబడిదారు!**

భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుల్లో ఒకటైన బ్లాక్?స్టోన్?, కెనడా పెన్షన్ ప్లాన్? ఇన్వెస్ట్?మెంట్? బోర్డుల మద్దతు ఎయిర్?ట్రంక్?కు ఉంది. ఎయిర్?ట్రంక్ తాజాగా ప్రకటించిన పెట్టుబడి, ప్రస్తుతం మన దేశం పరిశీలనలో ఉన్న అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాల కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ఇది క్లౌడ్?, ఏఐ రంగాల్లో మరింత వృద్ధికి తోడ్పడుతుంది. "భారత్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మరింత వృద్ధి చేసేందుకు వీలుగా 2030 నాటికి రూ.3 లక్షల కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని ఎయిర్?ట్రంక్ యోచిస్తోంది. ఎయిర్?ట్రంక్ ప్రపంచ వృద్ధి వ్యూహంలో దీన్ని ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తోంది. అంతేకాదు కంపెనీకి చెందిన అత్యంత ప్రధానమైన దీర్ఘకాలిక పెట్టుబడి మార్కెట్లలో ఒకటిగా భారత్?ను చూస్తోంది" అని ఎయిర్?ట్రంక్ తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీ అనేక రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తుంది. అలాగే దేశీయంగా ఉపాధిని, టెక్నాలజీ ఎకో సిస్టమ్‌ను వృద్ధిని పెంపొందిస్తుంది.

ఈ ఏడాది ఏప్రిల్‌లో లూమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను కొనుగోలు చేసి, ఎయిర్‌ట్రంక్ భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీని ద్వారా ముంబయి, చెన్నై, హైదరాబాద్‌ల్లో 600 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్‌లు, క్యాంపస్?లు అభివృద్ధి చేస్తుంది, నిర్వహిస్తుంది కూడా. కాగా, 2015లో స్థాపించబడిన ఎయిర్‌ట్రంక్, 2017లో ఆస్ట్రేలియాలోనే మొదటి, అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్?ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ప్లాట్‌ఫారమ్‌లను విజయవంతంగా నిర్వహిస్తోంది.

## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్‌ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**'స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ చివరి దశలో ఉంది'**

సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు. అయితే, సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, చర్చలు జరపాలని కేంద్ర హోం కార్యదర్శిని, బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకోవడమే కాకుండా, ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బయటకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు షా గతంలోనే పేర్కొన్నారు.

**వికసిత్ భారత్ కోసం వాటిని నిర్మూలించాల్సిందే!**

మరోవైపు, బీఎస్?ఎఫ్? సిబ్బందిని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ప్రాంతాలను రక్షించే బాధ్యత బీఎస్?ఎఫ్?పై ఉందని షా పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు దానికంటూ ఓ ప్రత్యేకమైన సవాళ్లను కలిగి ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉంటే, మరికొన్నింటిలో మానవ అక్రమ రవాణా సమస్యలు ఉంటాయని చెప్పారు. కొన్ని ప్రాంతాలు ఆయుధాల అక్రమ రవాణాను, మరికొన్నింటిలో మాదకద్రవ్యాలు, నకిలీ కరెన్సీ రవాణా కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే, 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా? మార్చాలంటే వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఈ విషయంలో బీఎస్?ఎఫ్? తమవంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**'దేశ శ్రేయస్సు కోసం గురూజీ ఎంతో కృషి చేశారు'**

ఇదిలా ఉండగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్?ఎస్?ఎస్?) రెండో సరసంఘచాలక్ అయిన గురూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను అమిత్? షా గుర్తుచేసుకున్నారు. "మీలో చాలా తక్కువ మంది మాత్రమే గురూజీ పేరు విని ఉంటారు. అయితే, గొప్ప పనులు సాధించినప్పటికీ, కీర్తి లేదా గుర్తింపును కోరుకోని వ్యక్తులు కొందరు ఉంటారు. పూజ్యనీయ గురూజీ అటువంటి వ్యక్తుల్లో ఒకరు. తన జీవితమంతా అపారమైన సహనం, అచంచలమైన అంకితభావం, భారతమాత పట్ల భక్తితో మెలిగారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంకితభావం కలిగిన కార్యకర్తలను తయారు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. దేశ శ్రేయస్సు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉండి, దేశ సంస్కృతి, చరిత్ర, భాషల పట్ల గర్వపడే వ్యక్తులను ఆయన తీర్చిదిద్దారు. అలాగే ఆర్?ఎస్?ఎస్?ను తీర్చిదిద్దడంలో, దానికి సంస్థాగత రూపాన్ని ఇవ్వడంలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని షా పేర్కొన్నారు. ఇక, పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీఎస్?ఎఫ్? సిబ్బందితో కలిసి మొక్కలు నాటి కాసేపు వారితో ముచ్చటించారు. చెట్లను నాటే కార్యక్రమంలో భద్రతా దళాలు చూపిన చొరవను షా ప్రశంసించారు. అయితే, ఇది మన సహజ అలవాటుగా మారాలని, అది మన మనుగడకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) దేశవ్యాప్తంగా ఆధునిక రహదారి నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో గ్రీన్ హైవేల నిర్మాణానికి వినూత్న చర్యలు చేపట్టింది. రోడ్డు నిర్మాణం కోసం ఫ్లై యాష్ లేదా పారిశ్రామిక వ్యర్థాలను వినియోగి స్తోంది. మరో వైపు వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తోంది. జంతువుల కోసం జల వనరుల ఏర్పాటు, వాటి నివాసానికి ఆవరణలు ఏర్పాటు చేస్తోంది. ఈ విధంగా అభివృద్ధి-ప్రకృతి మధ్య సమతుల్యతను సాధించేందుకు ఎంతో కృషి చేస్తోంది.

**ఫ్లై యాష్‌తో రహదారి నిర్మాణం**

థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌ను రహదారి నిర్మాణంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల రోడ్డు దృఢంగా ఉండటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం, ఖర్చులు తగ్గుతాయాని నిపుణులు చెబుతున్నారు. దాంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో 21.7 మిలియన్ మెట్రిక్ టన్నుల (2.17 కోట్ల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించగా, 2025-26 నాటికి ఈ సంఖ్య 6.2 మిలియన్ మెట్రిక్ టన్నులను (62 లక్షల మెట్రిక్ టన్నులు) దాటింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27), రహదారి నిర్మాణంలో ఇప్పటికే సుమారు 2 మిలియన్ మెట్రిక్ టన్నుల (20 లక్షల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించారు. అదనంగా, ఉక్కు పరిశ్రమ స్లాగ్ (వ్యర్థాలు), పాత టైర్ల నుంచి లభించే రబ్బరు, బయో-బిటుమెన్ వంటి ప్రత్యామ్నాయ పదార్థాలను వినియోగిస్తున్నారు. 2024-25లో 30,477 మెట్రిక్ టన్నులు, 2025-26లో 2,691 మెట్రిక్ టన్నుల పునర్వినియోగ పదార్థాలను (రీసైకిల్డ్) ఉపయోగించడం ద్వారా 'గ్రీన్ హైవేల' నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకెళు న్నారు.

**జల సంరక్షణకు ప్రాధాన్యం**

ఎన్‌హెచ్‌ఏఐ రోడ్ల నిర్మాణంతో పాటు, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జాతీయ రహదారుల వెంట 13 'అమృత్ సరోవరాలు' (జల వనరులు) నిర్మించింది. వర్షపు నీటి సేకరణను ప్రోత్సహించేందుకు ఒక సంవత్సరంలోనే నీటి సేకరణ గుంతల సంఖ్యను 14 నుంచి 105కు పెంచింది. నిర్మాణ పనుల సమయంలో మొక్కలకు నీళ్లు పోయడానికి తాగునీటిని వినియోగించకుండా, మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్‌టీపీలు) నుంచి సేకరించిన 323 కిలోలీటర్ల శుద్ధి చేసిన నీటిని వినియోగించారు.

**వన్యప్రాణుల రక్షణకు ఆధునిక సొరంగం**

ఛత్తీస్‌గఢ్‌లోని సీతానది-ఉదంతి అభయారణ్య ప్రాంతంలో సుమారు 3 కిలోమీటర్ల పొడవున అత్యాధునిక సొరంగాన్ని ఎన్?హెచ్?ఏఐ నిర్మిస్తోంది. దీని ద్వారా వాహనాల రాకపోకలు భూగర్భ మార్గంలోకి మళ్లుతాయి. తద్వారా వాహనాలు వన్యప్రాణుల సహజ ఆవాసాల వైపు వెళ్లడం తగ్గుతుంది. అలాగే శబ్ద కాలుష్యం వల్ల వన్యప్రాణులు, పక్షులు ఇబ్బందులు పడకుండా ఎన్?హెచ్?ఏఐ శబ్దాన్ని నియంత్రించే పరికరాలను ఏర్పాటు చేసింది. అదనంగా చెట్లపై నివసించే జంతువుల కోసం 'మంకీ కానోపీలు' ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంచారాన్ని సులభతరం చేయడానికి ఏనుగుల మార్గాలు, జంతువుల అండర్‌పాస్‌లు అభివృద్ధి చేయనుంది.

**తేనెటీగల కారిడార్లు, ఔషధ పార్కుల ఏర్పాటు**

రహదారుల పక్కన "తేనెటీగల కారిడార్లను" అభివృద్ధి చేసే ప్రణాళికపై ఎన్?హెచ్?ఏఐ పనిచేస్తోంది. ఈ చొరవ తేనెటీగల సంఖ్యను పెంచడం, రైతుల పంటలలో సహజ పరాగ సంపర్కాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల దిగుబడి పెరిగే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా, ఖాళీగా, బీడుగా ఉన్న భూములలో ఔషధ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో వేప, తులసి, కలబంద, ఉసిరి వంటి ఔషధ మొక్కలను నాటుతారు. "ఏక్ పెడ్ మా కే నామ్ 2.0" (తల్లి పేరు మీద ఒక చెట్టు 2.0) ప్రచారం కింద, గత సంవత్సరం ఛత్తీస్‌గఢ్‌లో జాతీయ రహదారుల వెంట, రోడ్డు డివైడర్లపై 250,000 పైగా మొక్కలు నాటారు. ఈ చొరవ హరిత రహదారుల అభివృద్ధికి కొత్త ఊపునిచ్చింది.

# లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ) న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. దీనికోసం ఇటీవల ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలు రాశారు. ఆ ఫలితాలు గురువారం విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.

**ఇటీవల ఇంటర్ పరీక్షకు హాజరు**

దేవ్‌జీ 1980–82 సంవత్సరాల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదివారు. అయితే ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో ఆయన ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతిని తీసుకున్నారు. మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్యలో చేరాలనే కోరికతో ఈ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సాధించారు. 57 మార్కులతో 349వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.

**ఫలితాలు విడుదల చేసిన ఉన్నతాధికారులు**

తెలంగాణ లాసెట్, తెలంగాణ పీజీఎల్‌సెట్ –2026 ప్రవేశ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పీజీ లా కామన్



ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్), మూడు, ఐదు సంవత్సరాల లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్) ప్రవేశ పరీక్షలను ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 18న నిర్వహించింది.

**లాసెట్ ఫలితాలిలా**

లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సుమారుగా 73 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈసారి 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 54,374 మంది ఈ పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్‌ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీలో 21 మంది ఉండగా ఎల్‌ఎల్‌ఎంలో 82 మంది అర్హత సాధించారని వెల్లడించారు.

**అసలెవరీ దేవ్‌జీ**

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెంది తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్? జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్?వార్? కార్యక్రమానికి ఆసక్తుడై దానిలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. అనంతరం తిప్పిరి తిరుపతి ఉద్యమంలోకి ప్రవేశించారు.


**అనేక పేర్లతో చలామణి అవుతూ**

తెలుగు, హిందీ, గోండి భాషల్లో దేవ్?జీ అనర్గళంగా మాట్లాడగలరు. ఈయన దేవ్‌జీ, సుదర్శన్?, సంజీవ్?, కుమ్మదాదా అనే ఇరత పేర్లతో చెలామణి అయ్యారు. దేవ్?జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. తర్వాత ఏరియా, డివిజినల్ కమాండర్?గా అనేక పదవుల్లో పనిచేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ గతంలో పనిచేశారు. సెంట్రల్ రీజినల్ బ్యూరో(సీఆర్‌బీ)కు దేవ్?జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు

-మొదటిపేజీ తరువాయి

చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు. తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి.ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి



సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.

# గ్రేటర్ ఎన్నికల కోసం త్రిశూల వ్యూహం

**సికింద్రాబాద్ :** హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకి గా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోంది. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కల్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కల్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మ–కాపు సామాజికవర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కల్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా




ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దీనికి తగ్గట్లుగానే కేటీఆర్.. పవన్ కల్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కల్యాణ్ పట్ల బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్ట కుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువు గా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారంటూ కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చు.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ + బీఆర్ఎస్ + జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీ–జనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం.ఏది ఏమైనప్పటికీ, పవన్ కల్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు చూస్తుంటే.. మున్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తిచేస్తాం

-మొదటిపేజీ తరువాయి

జలాలపై మహారాష్ట్ర సీఎం దాగుడుమూతలు అడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. చర్చలకు రమ్మంటే కూడా రాకుండా పారిపోతున్నారని ఆక్షేపించారు. రైతుల కష్టాలు తీర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్న ఆయన కృష్ణా జలాల వివాదం 60 ఏళ్లుగా రావణకాష్ఠంలా రగులుతోందన్నారు. పక్కరాష్ట్రంతో చర్చలు జరిపి డిసెంబర్ లోగా పాలమూరు జలాలపై అనుమతులు సాధిస్తామన్నారు. ఏపీపై ఒత్తిడి తెచ్చి లేదా కొట్లాడి ఎన్?వోసీ తీసుకొస్తామన్నారు.

పాలమూరు రంగారెడ్డికి 90 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఉద్దండాపూర్ వరకు ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని వివరించారు. రెండున్నరేళ్లలో జూరాల వద్ద కొత్త రిజర్వాయర్?ను నిర్మిస్తామని చెప్పారు. కర్ణాటక, మక్తల్ సరిహద్దుల్లో బ్రిడ్జి కమ్ బ్యారెజ్?ను కడుతామన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులను ఇస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్?ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని వివరించారు. పాలమూరు జిల్లాను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కారు అని ప్రజలతో కలిసి సీఎం నినాదించారు.

“కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు రాజ్యాలు ఏలుతారట. వృత్తి పనులు చేసుకునేవారు ఏళ్ల తరబడి అలాగే ఉండాలట. 20 ఏళ్ల క్రితం మీ జిల్లాలో నాటిన మొక్క తెలంగాణ సీఎంగా వృక్షమై నిలబడ్డాడు. నాటి మాదిరిగానే పాలమూరులో ఇప్పుడూ 10 లక్షల ఎకరాలకే నీళ్లు అందుతున్నాయి. గతంలో పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను పట్టించుకోలేదు. రూ.22 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు పాలమూరు ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. 200 ఎకరాల్లో ఎడ్యుకేషన్ క్యాంపస్ ఏర్పాటు చేసుకుంటున్నాం. రెండు పడక గదుల ఇళ్లు కట్టినచోటే మీరు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే నేను ఓట్లు అడుగుతా. మీకు డిపాజిట్ వస్తే నా పేరు మార్చుకుంటా”

మీరు చేసిన పాపాలు ప్రజలు మరువరు : కరీంనగర్‌లో ఓడిపోతానేమోనని ఒక నేత పాలమూరుకు వచ్చారని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని, పాలమూరు నుంచి పార్లమెంటు సభ్యుడిగా కేసీఆర్‌ను గెలిపించుకున్నామని గుర్తు చేశారు. ఐదేళ్లు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నా ఐదుసార్లు కూడా పాలమూరుకు రాలేదని ఆరోపించారు. మేకవన్నిన పులి అని తెలియక కేసీఆర్‌ను ప్రజలు రెండుసార్లు గెలిపించారని, బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు కాదు, పొర్లుదండాలు పెట్టినా పాపాలు తీరవన్నారు. మీరు చేసిన పాపాలను ఎన్నటికీ ప్రజలు మరువరని రేవంత్ రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారంపై రైతులకు ఎప్పుడైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు.

## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. శనివారం (రేపు) నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్?కర్నూల్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని మిగతా అనేక ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో క్రమంగా రెండు నుండి మూడు డిగ్రీల ఎండ తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించనున్నట్లు ప్రకటించింది.

**నేటి వర్షపాతం ఇలా**

నేడు హైదరాబాద్, జనగామ, వరంగల్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మంచిర్యాల జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది. పలు జిల్లాల్లో గంటకు 40–60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## కర్రెగుట్టల్లో ప్రగతి ‘పథాలు’



-మొదటిపేజీ తరువాయి

దాదాపు ఇక్కడున్న మావోయిస్టులందరూ జన జీవనంలో కలిసిపోయారు. ప్రస్తుతం కర్రెగుట్టలో శాంతియుత వాతావరణం నెలకొంది. క్రమంగా ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టి ఎకో టూరిజం దిశగా వడిగా అడుగులు వేస్తోంది. అడవులకు నెలవైన ములుగు జిల్లాలో అటవీ సోయగం పర్యాటకులను మరింత ఆకర్షిస్తోంది.

ఇరు రాష్ట్రాల సమన్వయంతో : మావోయిస్టుల ప్రాబల్యంతో ఒకప్పుడు కర్రెగుట్టలో అడుగు పెట్టడానికి సంక్లిష్టంగా ఉండేది. కానీ నేడు ఈ కీకారణ్యం సైతం అభివృద్ధి పథం వైపు అడుగులేస్తుంది. ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా వాజేడు మండలంలోని మురుమూరు నుంచి పామునూరు, డోలి, జెల్లా ప్రాంతాలను కలుపుకుంటూ రూ.30 కోట్ల వ్యయంతో దాదాపు 28 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేశారు. ఛత్తీస్?గఢ్? రాష్ట్ర పరిధిలో ఉన్న ఊసూరు ఠానాలోని పూజారికాంకేర్?ను అనుసంధానిస్తూ తడపల ఫార్వర్డ్? ఆపరేటింగ్ బేస్?(ఎఫ్?వోబీ)ల దాకా సుమారు 10 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించేలా ఆ రాష్ట్రం సన్నాహాలు చేసింది.

**సాయుధ బలగాల నిఘా కింద**

రహదారుల నిర్మాణం కోసం గుట్టలను తొలచడం అతి కష్టంతో కూడుకున్న పని. వాటిని అవసరం మేరకు తొలుచుకుంటూ రోడ్లుగా మలుస్తున్నారు. మరో 800 మీటర్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఇరు రాష్ట్రాల మధ్య రవాణాకు మార్గం సుగమం అవుతుంది. దండకారణ్యంలో కార్మికుల రక్షణ కోసం పామునూరు, మురుమారు, తడప ప్రాంతాల్లో అధికారులు ఎఫ్?వోబీలను సిద్ధం చేశారు. ఆ సాయుధ బలగాల సమక్షంలోనే ప్రగతి పథాలను ముందుకు సాగిస్తున్నారు.

**ఎకో టూరిజం కోసం ప్రణాళికలు**

కర్రెగుట్టల్లో కనుచూపు మేర పచ్చదనం, చుట్టూతా కొండలు, గలగలమని పారే సెలయేర్లు, పక్షుల సవ్వడులు, అటవీ జంతువుల సంచారంతో ఈ సోయగాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి! వాజేడు మండలంలోనే తెలంగాణ నయాగారా పిలిచే బొగత జలపాతం ఉంటుంది. సుమారు 700 అడుగుల ఎత్తు నుంచి దూకే ముత్యంధార జలపాతం కూడా ఈ మండలంలోనే ఉంది. ప్రకృతి రమణీయతకు మారుపేరైన ఈ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటకం (ఎకో టూరిజం)గా రూపొందించాలని అటవీశాఖ భావిస్తోంది.


ఈ కార్యాచరణలో భాగంగా కర్రెగుట్టల్లోని జలాశయమైన గుండ్లవాగు పైభాగాన వాచ్? టవర్? నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటకులు బస చేసేందుకు అవసరం మేరకు మరి కొన్ని చోట్ల గుడారాలు(టెంట్) ఏర్పాట్ల కోసం కూడా ప్రణాళికలు రూపొందించారు.

**అటవీ జంతువులకు ఆలవాలం**

కర్రెగుట్టల ప్రాంతం భౌగోళికంగా ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాలు, ఛత్తీస్?గఢ్? రాష్ట్రం బీజాపూర్? జిల్లాలోని పూజారికాంకేర్? పరిధిలో ఉన్న సుమారు 700 ఎకరాల వైశాల్యంతో ఈ అటవీ విస్తరించి ఉంది. ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్రలోని నేషనల్? పార్క్?లు? కూడా కొంత మేరకు ఈ ప్రాంతలో విలీనమై ఉంటాయి. ఈ అభయారణ్యం వన్య ప్రాణులకు ఆశ్రయం కల్పిస్తుడటంతో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది.

ఇటీవల కర్రెగుట్టల్లో చిరుత సంచరిస్తున్నట్లు వెలుగులోకి రాగా, రెండేళ్ల కిందట పెద్దపులి సైతం ఈ అభయారణ్యంలో అడుగుపెట్టిందని అటవీ శాఖ వివరించింది. ప్రస్తుతం వందల సంఖ్యలో అడవి జంతువులు ఆశ్రయముంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

# చిత్రలేఖనంలో ప్రతిభ చాటుతున్న కీర్తన..








ఏకలవ్య శిక్షణతో అద్భుత చిత్రాలు వేస్తున్న కీర్తన..
మమ్ములను ప్రభుత్వం ప్రోత్సహించాలి..

**బంజారాహిల్స్,జూన్05(సూర్యరేఖ)**బాల్యం నుండే చిత్రలేఖనం పట్ల ఆసక్తి కనపరుస్తోంది కీర్తన. ఏకలవ్య శిక్షణతో సృజనాత్మకతను పెంపొందించుకుంటూ ఎలాంటి శిక్షణ లేకుండా రకరకాల చిత్రాలు వేస్తూ చిత్రలేఖనం పట్ల ఆసక్తి పరుస్తుంది. బోరబండ ఎన్ఆర్ పురంకు చెందిన కీర్తన బాల్యం నుండే చిత్రలేఖనం పట్ల ఎంతో అద్భుతమైన చిత్రాలను గీస్తూ ఆసక్తి కనపరుస్తోంది.పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ చిత్రలేఖనంలో పాఠశాలలోనే రాణిస్తూ ఎన్నో ప్రతిభలను అందుకున్నారు.తనకు చిత్రలేఖనం ఇలా ఎంతో ఆసక్తి ఉందని,ప్రభుత్వం మరింత శిక్షణ ఇచ్చే సంస్థలలో అవకాశం కల్పించాలని కీర్తన కోరుతోంది. సమాజానికి దోహదపడే చిత్రాలను మరింత రూపొందించి బాల్యం నుండే పాఠశాలలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వటానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# మొలకెత్తిన ధాన్యంతో రైతులతో.. రోడ్డెక్కిన మాజీ డిప్యూటీ స్పీకర్..





గంటపాటు రాస్తారోకో,ధర్నా.
రామయంపేట-సిద్దిపేట రహదారిపై..
భారీగా నిలిచిన వాహనాలు.
రైతులను కంటతడి పెట్టిస్తున్న సర్కార్.
దుక్కులు ప్రారంభమైనా..రబీ పంట కొనుగోళ్ళు చేయరా..!
రాయిలాపూర్ లో తడిసిన వడ్లు చూసి తరుక్కుమన్న పద్మారెడ్డి.
ప్రభుత్వాన్ని నిలదీసిన బి.ఆర్.ఎస్ నేతలు.

**రామాయంపేట,జూన్05(సూర్యరేఖ)** రెండు నెలలుగా పంట కొనుగోళ్ల జాప్యం..మొలకెత్తిన ధాన్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బి.ఆర్.ఎస్ నిప్పులు జరిగింది.ఈ మేరకు శుక్రవారం రామాయంపేట -సిద్దిపేట రహదారిపై మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి నేతృత్వంలో రైతులు రాస్తారోకో చేపట్టారు.సుమారు గంటపాటు పద్మారెడ్డి తోపాటుగా కదిలి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.ఈ ఆందోళనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మిన్నంటిన నినాదాలతో హైవే ప్రాంతం హోరెత్తింది.దీంతో చిన్న గోడని ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచాయి.సమాచారం అందుకున్న రామాయంపేట నిజాంపేట ఎస్సైలు అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని పద్మారెడ్డిని కోరారు.రైతులు పండించిన పంట మిల్లుల్లోకి తరలించే వరకు ఇక్కడి నుంచి కదలబోమని మొండికేశారు.దీంతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ను పద్మారెడ్డి ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం రాశులు తరలిస్తారా..!రోడ్డుపైనే కూర్చోమంటారా..! అంటూ ప్రశ్నించగా.. స్పందించిన నగేష్ 24గంటల్లో సమస్య పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.దీంతో రాస్తారోకో విరమించారు.ఈ ధర్నాలో మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాధే చంద్రం,సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావులు ఉన్నారు. రైలాపూర్ ధాన్యం కేంద్రాల పరిశీలన.. రాస్తారోకోకు ముందు పద్మాదేవేందర్ రెడ్డి రామాయంపేట మండలం వాయిలాపూర్ లోని మూడు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి విచారం వ్యక్తం చేశారు.ఇంతకాలంగా ధాన్యం మూలుగుతూ వర్షాలకు మొలకలు రావడానికి చూసిన ఆమె చలించిపోయారు.

## కార్తీక్ రెడ్డి అవివేకంతో మాట్లాడుతున్నారు.

కాంట్రాక్టులను ఎమ్మెల్యే అనుచరులకు ఇప్పించారనడంలో వాస్తవం లేదు..
రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్యేపై ఆరోపణలు
ఎమ్మెల్యే చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి..
అనవసర వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికిన
కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్,సీనియర్ నాయకులు ధనుంజయల సూచన





**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఎలాంటి భేషజాలాలు లేకుండా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు టి ప్రేమ్ గౌడ్,సీనియర్ నాయకు,లు ధనుంజయలు అన్నారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు,ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.కార్తీక్ రెడ్డి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని దురాశతో అనవసరంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై ఆరోపణలు చేస్తున్నారని.ఇది రాజకీయాల్లో అంతా మంచి పరిణామం కాదని వ్యాఖ్యానించారు.నియోజకవర్గంలో చేపడుతున్న ప్రతి పని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో సాధ్యమవుతుందని వివరించారు.ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి అర్థం చేసుకోవాలని హితవు పలికారు.ఇటీవల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై చేసిన ఆరోపణలను వారు శుక్రవారం ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనుచరులకే కాంట్రాక్టులు ఇస్తున్నారని ఆరోపణలు చేయడం తగదన్నారు.టెండర్లు ఆయా సంబంధిత శాఖల నుంచి వచ్చాయని సాధారణంగానే టెండర్ల కేటాయింపు జరిగిందని వివరించారు. స్టేడియం పనులు 2007లో ప్రారంభమైన సంగతి అందరికీ తెలుసునని ఆ పనులు నత్తనడకగా సాగడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని ఆ పనులు పూర్తి చేయించారని వివరించారు.నర్సాబాయ్ కుంట విషయంలోనూ నాడు ఇరిగేషన్,నేడు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో టెండర్ అప్పగించడం జరిగిందని గుర్తు చేశారు.అనవసరంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై ఆరోపణలు చేసి ప్రజల్లో స్థాయిని దిగజార్చుకోవద్దని కార్తీక్ రెడ్డికి సూచించారు.ఇలాంటి ఆరోపణలు రాజకీయంగా లబ్ధి చేకూరుస్తాయని అనుకోవడం బిఆర్ఎస్ పార్టీ అవివేకానికి అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు.ఇలాంటి ఆరోపణలు తిరిగి చేయవద్దని సూచించారు.


## తొనిగండ్ల అటవీ ప్రాంతంలో..ఎలుగుబంటి మృత్యువాత.

వెటర్నరీ డాక్టర్ల పోస్టుమార్టం..
మామిడి పీచులు ఉన్నట్లు నిర్ధారణ..
దర్యాప్తు ముమ్మరం:
ఫారెస్ట్ రేంజర్.



**రామాయంపేట,జూన్05(సూర్యరేఖ)** రామాయంపేట మండలం తోనిగండ్ల అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి మృతి సంచలనంగా మారింది.శుక్రవారం వెలుగు చూసిన ఘటనతో అటవీశాఖ అధికారులు చేరుకొని వెటర్నరీ డాక్టర్ తో పోస్టు మార్టం చేయించారు.ఎలుగుబంటి కడుపులో మామిడి పీచులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పిదప చెందిన జంతువులు పుచ్చిపెట్టారు. ఎలుగుబంటి మృతిపై రామాయంపేట ఫారెస్ట్ రేంజర్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతం కావటం వల్ల ప్రజల ప్రాణహాని భయంతో ఏదైనా హాని తల పెట్టారా అన్నదానిపై విచారణ చేపట్టామన్నారు. పోస్టుమార్టం రిపోర్టు వస్తే గాని పూర్తి వివరాలు తెలియవని ఆయన పేర్కొన్నారు.ఎలుగుబంటి వయస్సు పెరిగిన రీత్యా కూడా చనిపోయి ఉండవచ్చని రేంజర్ అనుమానం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎస్కే గౌసుద్దీన్...




**కారేపల్లి,జూన్05(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం లోని సింగరేణి మండలానికి చెందిన ఎస్కే గౌసుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ,పార్టీ అధినేత కలవకుంట్ల చంద్రశేఖర రావు కల్వకుంట్ల తారక రామారావు తన్నీరు హరీష్ రావు ఖమ్మం జిల్లాకు వచ్చిన పలు సందర్భాల్లో ఉద్యమ కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.అలాగే వైరా ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గౌసుద్దీన్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,అండదండలు ఉన్నాయని,వైరా ప్రాంతానికి చెందిన మదన్‌లాల్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గౌసుద్దీన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఆయన అభిమానులు, మద్దతుదారులు పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడికి ఈ పదవి ఇవ్వడం ద్వారా మైనార్టీ వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..12మంది అరెస్ట్



**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)** పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న 12మంది అరెస్టు చేశారు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ డైమండ్ సిటీ కాలనీలోని పేకాట స్థావరంపై అత్తాపూర్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 12మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జూదరుల నుంచి రూ.43 వేల నగదు,నాలుగు ద్విచక్ర వాహనాలు,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిపై జూద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే అక్రమ జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత పేకాట, డ్రగ్స్ వంటి దురాగాతాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..





**మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి..**

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి..**

**4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము**

**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మెరుగు రాము మాట్లాడుతూ...ప్రకృతి మనకు కన్నతల్లి వంటిదని,దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు.పచ్చదనం ఉన్న ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని,చెట్లు మానవ జీవితానికి ప్రాణాధారమని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించగలిగితేనే భావితరాలకు మనుగడ సాధ్యమవుతుందని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి చెట్లు కీలకమని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి,దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారు.మొక్కను నాటడమే కాకుండా అది ఎదిగి పెద్ద చెట్టుగా మారే వరకు జాగ్రత్తగా పరిరక్షించాలని అన్నారు.అలా చేస్తే రానున్న తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం,స్వచ్ఛమైన గాలిని అందించిన వారమవుతామని చెప్పారు. భూమిపై మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యత అత్యంత అవసరమని ఆయన తెలిపారు.అడవుల నరికివేత కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని,ఓజోన్ పొరపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెట్లు,అడవులను సంరక్షించడం ద్వారా మాత్రమే ప్రకృతి వైపరీత్యాలను తగ్గించవచ్చని, లేకపోతే భావితరాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.భూ మండలంపై రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేయడం ద్వారా జీవావరణాన్ని కాపాడుతాయని వివరించారు.అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా భావించి మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి పెనుముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం భూమి, నీరు,గాలి కాలుష్యానికి కారణమవుతోందని,అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ యాకుబ్ పాషా,స్థానికులు పానుగంటి వెంకన్న,సురేష్, వార్డు ప్రజలు,యువకులు,నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు..





**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..**

**ఇన్‌ఛార్జ్ జీ.ఎం జి.ఎల్.ప్రసాద్**

**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సింగరేణి సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సీఎండీ)బుద్ధప్రకాష్ జ్యోతి సూచనల మేరకు జీఎం కార్యాలయం,కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టలలో కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి.జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ జనరల్ మేనేజర్ జి.ఎల్. ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందితో కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి సంస్థ సీఎండీ మార్గదర్శకత్వంలో పర్యావరణ సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.ప్రతి ఉద్యోగి పర్యావరణ రక్షణలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ థీమ్ "ప్రకృతి స్ఫూర్తితో..వాతావరణం కోసం..మన భవిష్యత్తు కోసం"మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు.

**కేకే ఓసీపీలో వేడుకలు..**

అదే ఉత్సాహంతో కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో కూడా పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఇన్‌ఛార్జ్ జీ.ఎం జి.ఎల్.ప్రసాద్, ఏరియా పర్యావరణ అధికారి వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గని పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, సూపర్‌వైజర్లు, క్లరికల్ సిబ్బంది,కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని సంకల్పం వ్యక్తం చేశారు.జీఎం కార్యాలయంలో ఏరియా పర్యావరణ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,డిప్యూటీ ఎఫ్.ఎం అకౌంట్స్ సరిత, ఏఐటీయూసీ జీఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సివి రమణ,ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ గీతిక పాల్గొన్నారు.కేకే ఓసీపీలో ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకటవంశీధర్,మేనేజర్ రామరాజు,పర్యావరణ అధికారి శ్రీధర్ గౌడ్,ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కుమారస్వామి,వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ పాల్గొన్నారు.

## టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి..

**వ్యాధి నిర్ధారణ అయితే 6 నెలల ఉచిత మందులు..**

**పోషకాహార సహాయం అందజేత..**

**మరిపెడ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి**

**మరిపెడలో టీబీ నిర్ధారణ శిబిరం..**

**34 మంది నుంచి నమూనాల సేకరణ..**



**మరిపెడ,జూన్05 (సూర్యరేఖ)** టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని,ప్రజలు భయపడకుండా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి సూచించారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత టీబీ(క్షయ)వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ శిబిరంలో మండలంలోని పలు గ్రామాల నుంచి అనుమానిత రోగులను ఆశా ఆరోగ్య కార్యకర్తలు గుర్తించి తీసుకువచ్చారు .గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తుగా సర్వే నిర్వహించి,క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి శిబిరానికి తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు శిబిరంలో మొత్తం 34మంది అనుమానితుల నుంచి నమూనాలను సేకరించి,ఖచ్చితమైన నిర్ధారణ పరీక్షల కోసం జిల్లా కేంద్రానికి పంపించినట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరీక్షల్లో టీబీ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరఫున ఆరు నెలల పాటు పూర్తిగా ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు.అంతేకాకుండా రోగుల ఆరోగ్య పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అందించే పోషకాహార ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు.టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని,ప్రజలు భయపడకుండా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.నిరంతర దగ్గు,బరువు తగ్గడం,జ్వరం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఆచార్యులు,ల్యాబ్ టెక్నీషియన్లు అనిత,అనూష,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య,మండల ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గొల్లపల్లిలో గ్రామసభ,మొక్కల నాటకం



**నెన్నెల్,జూన్05(సూర్యరేఖ)**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జాడిలక్ష్మి మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో పొడి చెత్త,తడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని, అలాగే కిరాణా దుకాణాల యజమానులు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా వేరు చేసి భద్రపరచాలని సూచించారు. నిబంధనలు పాటించని కిరాణా దుకాణాల యజమానులపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేల్పుల మొగిలి, వార్డు సభ్యులు లింగంపల్లి నిర్మల,బొర్లకుంట రాజేష్, ధర్మరాజుల భీమయ్య,బుధర్ది మధునక్క, పంచాయతీ కార్యదర్శి సాయి తేజ,అంగన్‌వాడీ టీచర్ సుజాత,ఎస్‌హెచ్‌జీ సీసీ అనిల్,మాజీ సహకార సంఘం చైర్మన్ ఇందూరి రమేష్,మాజీ సర్పంచ్ తిరుపతిగౌడ్,మాజీ ఉపసర్పంచ్ జాడి నారాయణ,లింగంపల్లి రాజేష్,భూమయ్య,రాజన్న, జీపీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ మొక్కల సంరక్షణకు అందరూ కృషి చేయాలని సభలో పిలుపునిచ్చారు.

## ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్ నియామకం..



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం,కార్యకర్తల సమన్వయం మరియు ప్రజాసమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్ ను నియమిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉండి, డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు .తనపై ఉంచిన నమ్మకానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ముష్యం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తూ,పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉప్పల్ డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న గ్రేటర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగిరేలా తనవంతు కృషి చేస్తానన్నారు.

## దశమ10వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం..




**నాంపల్లి, హైదరాబాద్, జూన్05 (సూర్యరేఖ)** సమ చరణ సరోజం సాంద్రనీలాంబుదాభం, జఘున నిహిత పాణిం మండనం మండనానామ్, తరుణ తులసి మాలా కంధరం కంజనేత్రం, సదయ ధవళ హాసం విఠ్ఠలం చింతయామి అంటూ శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం శ్రీపరాభవ నామ సమత్సర, పురుషో త్తమ మాస,బహుళ చవితి తేదీ4 గురువారం నుండి దశమి10వ తేదీ బుధవారం వరకు తెలంగాణ,జి. సిద్ధిపేట, మం. మరుకూకు ,గ్రామం భావానందపురంలోని శ్రీపాండురంగా శ్రమము సాద మండపం వేదికపై సనాతన ధర్మం ధార్మిక సంస్థ సమర్పణలో ప్రతిరోజూ ఉదయము9.గం.ల నుండి మధ్యాహ్నం12. గం.ల వరకు మరియు సాయంత్రం 4.గం.ల నుండి 7.గం.ల వరకు అభినవ శుక,బ్రహ్మశ్రీ తంగిరాల రాజేంద్రప్రసాద్ శర్మచే ప్రవచనములు బోధించడం జరుగుతొందని భక్తు లెల్లరూ భారీ సంఖ్యలో విచ్చేసి,కార్యక్రమములో పాల్గొని శ్రీరుక్మిణీ పాండురంగస్వామి వారిని దర్శించి తన,మన, ధనములతో సేవించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నామన్నారు.

# 99రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక..



గ్రామ సభ విజయవంతం..
పెరువంచ గ్రామంలో సర్పంచ్ నిర్మలమోహన్ రెడ్డి




**ఖమ్మం,జూన్05(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలో పేరువచ గ్రామపంచాయతీలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు,బూత్ లెవల్ అధికారులు పాల్గొని గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,ఏ.రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో, విద్యాశాఖ తరపున నేను పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పెరువంచలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థులు సాధించిన ప్రతిభ,పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను సభ దృష్టికి తీసుకువెళ్లాను. పాఠశాలలో అందుబాటులో ఉన్న సైన్స్ ల్యాబ్, గణిత శాస్త్ర ల్యాబ్,ఇంగ్లీష్ ల్యాబ్,స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాలు,క్రీడా సదుపాయాలు, డిజిటల్ బోధన, సహపాఠ్య కార్యక్రమాలు గురించి వివరించాను. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని,పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులందరూ అనుభవజ్ఞులు,అంకితభావం కలిగినవారని తెలియజేశాను.ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలకు గర్వకారణమని ,గ్రామ ప్రజల సహకారం మరియు ఉపాధ్యాయుల నిరంతర శ్రమ ఫలితమని వివరించాను.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్,యూనిఫారాలు,ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం,విద్యా కిట్లు మరియు ఇతర సంక్షేమ పథకాలతో కూడిన 21రకాల విద్యాసామగ్రి గురించి గ్రామసభకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్య,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు, కంప్యూటర్ విద్య,జీవన నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశాను. రానున్న విద్యాసంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంపు కోసం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం మరియు ఇంటింటి ప్రచారంలో గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు,బూత్ లెవల్ అధికారులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సమాజం, ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పెరువంచ పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని గ్రామ సభ ఏకగ్రీవంగా సంకల్పించింది. “ప్రభుత్వ పాఠశాలల ప్రగతి --గ్రామాభివృద్ధికి బాట,విద్యార్థుల విజయం--సమాజ పురోగతికి పునాది.

# ఎంఎంసి ఏర్పాటు చరిత్ర..
# ఉప్పల్ లో భవన నిర్మాణం చారిత్రాత్మకం..



భగాయత్ లో కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,జూన్05 (సూర్యరేఖ)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) ఏర్పాటు అనేది చరిత్రలో నిలిచిపోతుందని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.ఉప్పల్ భగాయత్ లో మూసీనది ఒడ్డున ఎంఎంసి కార్యాలయం నిర్మాణం అనేది చారిత్రాత్మకమన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భగాయత్ లోని ఎంఎంసి కార్యాలయ నిర్మాణ స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టారు.ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసి కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి తదితరులు భగాయత్ లోని ఎంఎంసి కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు .అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు.అందులో భాగంగా జీహెచ్ఎంసీని పరిపాలనా వికేంద్రీకరణ కోసం మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని..ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దీంతో పాటు ఉప్పల్ లో మూసీనది ఒడ్డున ఎంఎంసి కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించడం ఈ ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి మూసీనదికి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లుగా చెప్పారు.ఇలాంటి సమయంలో అదే మూసీ ఒడ్డున ఎంఎంసి కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ ,ఎల్.బినగర్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ సాయిబాబాకాలనీలో రూ.84 లక్షలతో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ నిర్మాణ పనులు..

పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సాయిబాబాకాలనీలో రూ.84 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.మొత్తం రూ.84 లక్షలతో డ్రైనేజీ,నిర్మాణం చేపట్టిన బొప్పునులను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వర్షాకాలం లోపు డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు.త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి.ఇచ్చిన మాట ప్రకారం సాయిబాబాకాలనీను ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతాం”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబాకాలనీ అధ్యక్షుడు లెక్కల అంజిరెడ్డి, తుమ్మల దేవిరెడ్డి,సురేష్,రాంచంద్రారెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,సునీత,ప్రమోద, సువర్ణ, సుబ్బారెడ్డి,గణేష్ ,జంగారెడ్డి, తత్నం,బీమ్‌సీన్, ఉపేందర్, రాంచంద్ర, మల్లికార్జున్,నర్సింహారెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, లింగంరెడ్డి, శ్రీకాంరెడ్డి, అలుగుల అనిల్,సురేష్, లక్ష్మంరెడ్డి, వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఈనెల 8న చేప ప్రసాదం పంపిణీ..

చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్05(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో మృగశిర కార్తెను పురస్కరించుకుని బత్తిని కుటుంబ సభ్యులు ప్రతి సంత్సరం జూన్ 8న ‘చేప ప్రసాదం (చేప మందు) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ సందర్భంగా దేశ విదేశాలనుంచి వచ్చే ఆస్తమా బాధితులకు పంపిణీ చేసే చేపమందు ప్రసాదం ఏర్పాట్లను ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో మంత్రి అజారుద్దీన్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆస్తమా,ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక సాంప్రదాయ చికిత్సగా ప్రసిద్ధి చెందిందన్నారు.ఈ నెల8న ప్రారంభమయ్యే కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారని,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.బత్తిని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీ రాత్రి 9గంటల ప్రాంతంలో ఈ పంపిణీ ప్రారంభమవుతుందని,బత్తిని కుటుంబసభ్యులు మరియు మత్స్యశాఖ ఆధ్వర్యంలో సుమారు 1.5 లక్షల ముర్రెల్ (కొర్రమీను)చేప పిల్లలను అందుబాటులో ఉంచుతారని తెలిపారు.భక్తులు ప్రసాదం తీసుకోవడానికి నామమాత్రపు రుసుము 40రూపాయిలు చెల్లించి టోకెన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం..

సిసి రోడ్లు పనులు ప్రారంభించిన సర్పంచ్ సప్న ఉషయ్య,ఉపసర్పంచ్ నిర్మల శేఖర్ యాదవ్



**కొల్చారం,జూన్05(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.సిసి రోడ్డు నిర్మాణం పనుల కొరకు ఎంపీ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని గ్రామ సర్పంచ్ స్వప్నఊషయ్య తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఒకటవ వార్డు,పదవ వార్డులలో నూతనంగా చేపట్టనున్న 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం గ్రామ సర్పంచ్ స్వప్న ఊషయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని,గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎంపీ నిధుల నుండి మంజూరు చేయించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందాపురం నిర్మలశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు,పంచాయతీ సెక్రెటరీ మమత,వార్డు మెంబర్స్ అక్కిం ప్రవీణ్ యాదవ్,తోశ నవీన్,పసుల రేఖయాదగిరి, నాయకులు ఎంచర్ల శేఖర్ యాదవ్,ఎంబరి శేఖర్,వడ్ల సంతోష్ కుమార్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ డివిజన్లో విస్తృతంగా పర్యటించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..
మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్లోని సాయి రాంనగర్ కాలనీ, కళ్యాణపురి కాలనీలో రూ.27లక్షలతో నిర్మిస్తున్న నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి గురువారం పర్యవేక్షించారు .అనంతరం వారు మాట్లాడుతూ... వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారుల పర్యవేక్షణ పనుల సమయంలో తప్పనిసరిగా ఉండాలని,మాన్ హోల్స్ నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది.డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టర్ పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే రోడ్డు రెస్టోరేషన్ ని తప్పనిసరిగా చేసే విధంగా అధికారులు పరిశీలించాల్సిందిగా కోరడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణగౌడ్,బంటి గౌడ్,చిన్న,ముత్యం నరేష్,సాయిరాంనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సాబీర్ భాష ,సుబ్బారావు ,ప్రసాద్,బాసిద్ భాయ్, కళ్యాణ్ గురి,కార్యదర్శి వికాస్,ఇంజనీర్ రాములు, లక్ష్మీరాజ్యం,శ్రీకాంత్,బషీర్ అహ్మద్,అశ్వక్, వసంత,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం..

**తాళ్ళ ఊకల్ సర్పంచ్ తప్పెట్ల శ్రీను**



**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)**గ్రామాభివృద్ధి ప్రజల సహకారం ,భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని తాళ్ళఊకల్ గ్రామసర్పంచ్ తప్పెట్ల శ్రీను అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మరిపెడ మండలంలోని తాళ్ళఊకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు పర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపు,పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు .గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల,పారిశుధ్య నిర్వహణ,సైడ్ కాలువలు,రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ తప్పెట్ల శ్రీను మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజల అభీష్టం,అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని చెప్పారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను నివారించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జానీ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలి..



**నిజాంపేట,జూన్5(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసర్పంచ్ నరేందర్, గ్రామ కార్యదర్శి సరితాదేవి,ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి హాజరై మాట్లాడుతూ...గ్రామంలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చేందుకు గ్రామస్తులు తమ పూర్తి సహాయ సహకారాలను అందించాలని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్, బండారి ఎల్లం,తాడెం లత,సంధ్యారాణి, నజీమా,నగేష్,దుర్గయ్య,పుష్ప,సవిత,మీనా, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి.

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..**

**బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి స్వర్ణలతరెడ్డి**



**బండ్లగూడ,జూన్05(సూర్యరేఖ)** రోజురోజుకు నగరాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించటానికి సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి స్వర్ణలతారెడ్డి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం కిస్మత్పూర్ లోని సత్యసాయి ఎన్నార్లై టౌన్షిప్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఇంటిలో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు.అలాగే ప్రతి వ్యక్తి తనకు ఇష్టమైన ప్రత్యేక రోజును ఎంపిక చేసుకుని ఆ రోజున ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరమన్నారు. చెట్లు ప్రాణ వాయువును అందించడంతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని ,భూగర్భ జలాల సంరక్షణకు దోహద పడతాయని,ఉష్ణోగ్రతలను నియంత్రించి పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని పేర్కొన్నారు. వర్షపాతం పెరగడానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్య తరాలకు గొప్పనిధి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు,బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి..

**భగయత్ రైతు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేయాలని రైతు సఘం నేతల నిర్ణయం..**







**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** ఈనెల7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఎంసి కార్పొరేషన్ కార్యాలయం భవన శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని ఉప్పల్ భగవత్ రైతు సంఘం నాయకులు సమావేశమై తీర్మానించారు.ఉప్పల్ భగవత్ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,హెచ్ఎండిఏ చేపట్టాల్సిన పనుల గురించి ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించారు.ఉప్పల్ భగాయత్ రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహరెడ్డి,మేకల శివారెడ్డి, సల్ల రాజురెడ్డి,గోనే ప్రభాకర్,సల్ల వీరారెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి,మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పూజా కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్న సందర్భంగా,ఉప్పల్ బగాయత్ రైతు సంఘం నాయకులు ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ, ఉప్పల్ బగాయత్ ప్రాంతానికి సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు,అలాగే హెచ్ఎండీఏ వారు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేయాలని సమావేశమయ్యారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్ సేనరెడ్డి,కి సన్మానం..



**నిజాంపేట,జూన్5(సూర్యరేఖ)** సొసైటీ ఫర్ పొలిటికల్ ఎంపావర్ మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్ చైర్మన్ వైస్ చైర్మన్ అభినందన సభకు నిజాంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరసేనారెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించడం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేస్తున్నవంటి అభివృద్ధిని సమావేశంలో వివరించారు.అలాగే చైర్మన్ వైస్ చైర్మన్ లను తోపాటు అమరసేనారెడ్డి,ని సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

**నిజాంపేట,జూన్05(సూర్యరేఖ)**



మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన దుంపతి మల్లయ్య (85)అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కనకరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు నవీన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జీడి నారాయణ,ధర్మ గోపాల్,ఓజ్జ స్వామి,బక్కోల వెంకటేష్,బిక్షపతి, రాజ్యం, గోపాల్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం..

**అటవీశాఖ అధికారులు**



**చెన్నూర్,జూన్05(సూర్యరేఖ)** ప్రజాపాలన--ప్రగతిప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల రేంజ్ పరిధిలోని భీమారం అటవీ ప్రాంతంలో శుక్రవారం మొక్కల నాటకం చేపట్టారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు జి.రత్నాకర్ రావు,జి. సుధాకర్,సతీష్,రాజవ్వ,బానేష్,బి. శ్రీకాంత్,రమేష్,అంజిత్,అనితతో పాటు భీమారం సర్పంచ్ ఉస్మామల్ల విజయలక్ష్మి పున్నం చందు, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్,ఉపసర్పంచ్ లక్ష్మి కిష్టయ్య,వార్డు సభ్యులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి...

**కలెక్టర్ కీ ఫోన్ చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు..**



**ఖమ్మం,జూన్05(సూర్యరేఖ)** వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన రేణుకకు ఇద్దరు కవల పిల్లలు, అందులో ఒకరు మోహన్, రుద్రాక్ష అనే చిన్నారి ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యానికి గురై చెయ్యి తొలగించారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కొత్తగూడెంలోని రైటర్ బస్తీ గొల్లగూడెంలో ఉంటున్న రేణుక కుమారుడు రుద్రాక్ష మోహన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కలెక్టర్ తో ఫోన్ చేసి మోహన్ రుద్రాక్ష పట్ల వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని అన్నారు.అదేవిధంగా చిన్నారి మోహన్ రుద్రాక్ష,కు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా చిన్నారి వైద్య ఖర్చులకోసం అయ్యే మొత్తం ఖర్చులను తానే భరిస్తానని, పుణ్యపురంలో రేణుకకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ఔట్సోర్సింగ్ విభాగంలో ఆమెకు ఉద్యోగం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. చిన్నారికి ఆర్టిఫిషియల్ చెయ్యి అమర్చేందుకు కృషి ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,పుణ్యపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళ కృష్ణయ్య,టిడిపి నాయకులు గద్దె శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరబోయిన కృష్ణయ్య,గ్రామ ఉపసర్పంచ్ బట్టు,రాఘవయ్య,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఊర కుక్కల దాడులు దూడ మృతి..





**నిజాంపేట,జూన్6(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఊరకుక్కల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది .ఈ మేరకు గ్రామానికి చెందిన జిట్టి రమేష్ వ్యవసాయ క్షేత్రం వద్ద అతని దూడపై కుక్కలు దాడి చేయడంతో దూడకు తీవ్ర గాయాలయ్యాయి మరణించడం జరిగింది.అలాగే గ్రామంలో పున్న స్వామికి సంబంధించి ఐదు నాటు కోళ్లను కుక్కలు కొరికి చంపేసాయి .గ్రామంలో కుక్కల సంఖ్య పెరిగిపోవడం గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడులకు పాల్పడుతున్నాయి.ఇకనైనా గ్రామపం చాయతీ అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## కార్యదర్శులకు పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానం..







**నిజాంపేట,జూన్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన కార్యదర్శిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సరిత దేవి,ని అలాగే గతంలో కార్యదర్శిగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న నర్సింలు,ను శుక్రవారం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ తోటి పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలు ఘనంగా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాధారణ బదిలీలో భాగంగా నిజాంపేట నుండి కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి బదిలీ కావడం జరిగిందని,నిజాంపేటలో 4 సంవత్సరాలు కార్యదర్శిగా సేవలందించడం జరిగిందని,నాకు సహకరించిన పాలకవర్గం గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్,బండారి ఎల్లం,తాడెం లత,సంధ్యారాణి,నజీమా,నగేష్,దుర్గయ్య,పుష్ప సుధాకర్,సవిత మహేష్, పంజా మీనా బాబు,కారోబార్ కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి..

ప్రభుత్వానికి ఎంత చెప్పినా చెవికెక్కడం లేదు..

రైతులకు ఇన్ని కష్టాలు వచ్చినా ఎమ్మెల్యే కనిపించడం లేదు.

నిజాంపేట-రామాయంపేట రహదారిపై బైఠాయించి రాస్తారోకో.

మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మాదేవేందర్ రెడ్డి





**నిజాంపేట,జూన్05(సూర్యరేఖ)** భారీ వర్షాలకు తడిసిన,మొలకెత్తిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.నిజాంపేట మండల పరిధిలోని రాయిలాపూర్ గేటు వద్ద రైతులతో కలిసి మెదక్ సిద్దిపేట హైవే పైన రోడ్డుపై మొలకెత్తిన ధాన్యం పోసి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు .ముందుగా రాయిలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో సుమారు 20లారీల ధాన్యం నిల్వ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని రైతులు తమకు వివరించారని తెలిపారు.శుక్రవారం కురిసిన భారీ వర్షంతో 2కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా,ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.రైతులకు ఇంతటి కష్టాలు వచ్చినా స్థానిక ఎమ్మెల్యే కనిపించడం లేదని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు కూడా ఎమ్మెల్యే ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి మాదిరిగానే ఎమ్మెల్యే కూడా రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.మరో రెండు రోజుల్లో మృగశిర కార్తె ప్రారంభం కానున్న నేపథ్యంలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని,దీంతో ధాన్యం పూర్తిగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు.తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.లారీల కొరత,కూలీల కొరత కారణంగా ధాన్యం తరలింపు నిలిచిపోయిందని,దీనివల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైస్‌మిల్లర్లు సంచికి అదనంగా ఐదు కిలోల ధాన్యం వేస్తేనే తీసుకుంటామని చెప్పడం వల్ల రైతులు క్వింటాలుకు12కిలోల వరకు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే అధికారులు స్పందించి రాయలపూర్‌లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన లారీలను పంపి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదే చంద్రం,మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్,నిజాంపేట్ ఎంపీపీ సంపత్,సీనియర్ నాయకులు చౌదరి ,సుప్రభాతారావు,మాజీ సర్పంచ్ నర్సగౌడ్,మాజీ ఎంపీటీసీ సత్యం,బిక్షపతి, నాయకులు ఉమామహేశ్వర్,అబ్దుల్ అజీజ్, హస్నోద్దీన్,రొయ్యల నవీన్, మధుకర్ రాంకీ శ్రావణ్, మహేష్,రంజిత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# 12సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాలు..

మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్,మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా,జాతీయ మరియు రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రామంతపూర్‌లో "ఏక్ పెడ్ మాకేనామ్"(ఒక మొక్క అమ్మ పేరుతో) వృక్షారోపణ కార్యక్రమం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రామంతపూర్ మెయిన్ రోడ్‌లోని కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,లు ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ




కార్యక్రమంలో ముత్తినేని జగదీష్,తిండేరు హనుమంతరావు,సంకురి కుమార్ స్వామి,వేముల తిరుపతయ్య,దయాకర్ రెడ్డి,ఉప్పలయ్య,స్వర్ణ షిండే ,అంజయ్యపటేల్,చంద్రమౌళి,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ..

లచ్యతండా సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్



**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని,మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్యగ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సరోజనరేందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత,గ్రామ పరిశుభ్రత,మొక్కల పెంపకం,ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ,సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సరోజ మాట్లాడుతూ.. .పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడంలో,స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడం లో,వర్షపాతం సమృద్ధిగా కురవడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.వాతావరణ మార్పులు,పెరుగుతున్న కాలుష్యం, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలను అధిగమించాలంటే విస్తృత స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పర్యావరణ రహిత వస్తువులను ఉపయోగించాలని గ్రామస్థులకు సూచించారు.గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి కుటుంబం స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి,పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..



**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)**అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను శుక్రవారం చిర్రకుంట గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన వేల్పుల ప్రకాష్‌కు రూ.45,000,రామటెంకి శిరీషకు రూ.36,000 విలువ గల చెక్కులను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచనల మేరకు గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత--తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ చేతుల మీదుగా చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఆసరాగా నిలుస్తోందని కొనియాడారు.అవసరమైన వారికి తక్షణ వైద్య,ఆర్థిక సహాయం అందించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దల రాజయ్య, సీనియర్ నాయకులు అత్తిపోశయ్య,దుర్గం సుధాకర్, యువనాయకులు ఒడ్నాల సాయి, రామటెంకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు భద్రం..




**నాంపల్లి,హైదరాబాద్,జూన్05(సూర్యరేఖ)** పర్యవరణ పరిరక్షణ సేవ సమితి అధ్యక్షుడు గోగికర్ నరేష్ అధ్వర్యంలో ప్రపంచ పర్యవరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జియాగూడ డివిజన్ పరిధిలోని శ్లోక ఉన్నత పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేరా యువ భరత్ హైదారాబాద్ జిల్లా యుత్ అఫీసర్ శాశాంక రావు,అతిధులుగా శ్లోక ఉన్నత పాఠశాల డైరేక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు,ఆర్.టీ.ఐ ఆక్టవిస్ట్,పంచగవా డాక్టర్ మల్తుంకార్ రాజు,లు పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నట్టించి,పర్య వవరణ పరిరక్షణ పై అవగహన కల్పించుకుంటు ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉందని, ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా మరోవైపు అసాధారణ వర్షాలు,ఆకస్మిక వరదల తీవ్రమైన కరువులు ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఇవన్నీ ప్రకృతి సమతుల్యత దెబ్బతింటున్నదనే సంకేతాలని పేర్కొన్నారు.పర్యవవరణ పరిరక్షణ మనందరి భాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అమిత్ చరణ్,మాధురి,కార్వాన్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కిర్తి రాకేష్,మాల్కం కోచ్ సత్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 108అంబులెన్స్ లో సీపీఆర్ చేసి రెండు నెలల శిశువు ప్రాణాలు కాపాడిన108 సిబ్బంది..



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాంతానికి చెందిన అనువంశిక్ అనే రెండు నెలల చిన్నారి అపస్మారక స్థితిలో ఉండి శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడడంతో కుటుంబ సభ్యులు అత్యవసర సేవల కోసం 108అంబులెన్స్ కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే 108అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని చిన్నారిని పరిశీలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో ఎమర్జెన్సీ రెస్పాన్స్ డాక్టర్ సూచనల మేరకు చిన్నారికి వెంటనే సీపీఆర్ (సిపిఆర్)నిర్వహించారు. అలాగే అంబు బ్యాగ్ సహాయంతో శ్వాస అందిస్తూ అత్యవసర చికిత్స అందించారు.అనంతరం చిన్నారిని సురక్షితంగా గాంధీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. సకాలంలో స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడడంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగరాజు,పైలెట్ సుధీర్ కీలక పాత్ర పోషించారు. వారి సేవలను చిన్నారి కుటుంబ సభ్యులు అభినందిస్తూ108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీనర్సు మృతి..

పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న నాయకులు



**కారేపల్లి,జూన్05(సూర్యరేఖ)** సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం)పార్టీ సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీ నర్సు(60)శుక్రవారం మృతి చెందారు.కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీనర్సు పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.అమరజీవి ఏలూరు లక్ష్మీనారాయణ నాయకత్వంలో లక్ష్మీనర్సు తన అన్న కొడెం అనంత రాములుతో కలిసి పూర్వ ఇల్లందు డివిజన్ లో సీపీఐ(ఎం)నిర్వహించే ప్రజా పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు.మధిర మాజీ శాసనసభ్యులు అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు కారు డ్రైవర్ కామ్రేడ్ కొడెం లక్ష్మీనర్సు సుదీర్ఘకాలం పనిచేశారు.లక్ష్మీనర్సు భార్య పద్మ గతంలో మృతి చెందింది. గాంధీనగర్ లో లక్ష్మీనర్సు మృతదేహంపై నాయకులు సిపిఐ(ఎం)పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన కుమార్తెలు స్వాతి,రాణి,లకు సానుభూతిని తెలియజేశారు.నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్,సీనియర్ నాయకులు కరపటి వీరస్వామి,కేసగాని రామ్మూర్తి,ఈసం వెంకటేశ్వర్లు, కరపటి లక్ష్మయ్య, గోవర్ధనగిరి దశరథ్,జాగటి నాగేశ్వరరావు,కొడెం బోస్,బాయమ్మ,నీలిమ, గోపి, కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కల్గి ఉన్నా పిల్లల వివరాలు నమోదు కార్యక్రమం..




**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,జూన్05(సూర్యరేఖ)** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం భంబారా గ్రామంలో శుక్రవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పిఎంఆర్సిఎసిఎంఓ పూర్కా ఉద్దవ్ ఆధ్వర్యంలో ఎస్సిఆర్పిలు ఎర్మీ రాజేశ్వర్,రాథోడ్ రవీందర్,కూడ్మేత అనంత్ చాహకటి శ్యాంరావ్, చౌపన్ గూడ,భంబారా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కోర్వేత మనోహర్,మడపచి రాంచందర్ గ్రామంలో సందర్శించి,పాఠశాల వయస్సు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వివరాలను నమోదు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏసిఎంఓ పూర్కా ఉద్దవ్ మాట్లాడుతూ...ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలు కోసం ప్రభుత్వం ప్రత్యేక పాఠశాలలు నెల్కొల్పిందని, వారికీ ఆరోగ్య సమస్యలు కూడా ప్రభుత్వమే చూసుకుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని నిర్దేశించిన గడువులోగా విజయవంతంగా పూర్తి చేయవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఎస్సిఆర్పిలు ఎర్మీ రాజేశ్వర్,రాథోడ్ రవీందర్, కూడ్మేత అనంత్,చాహకటి శ్యాంరావ్,చౌపన్ గూడ, భంబరా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కోర్వేత మనోహర్ ,మడపాచి రాంచందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో కార్మిక చట్టాల అమలుపై తీవ్ర వ్యతిరేకత..

**మంచిర్యాల,జూన్05(సూర్యరేఖ)** కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో కార్మిక సమస్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)ప్రధానకార్యదర్శి కామ్రేడ్ డి.డి. రామానందన్,కోల్ ఇండియాలో నాలుగు కార్మిక చట్టాలను తొందరపాటుతో అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ తరఫున ఆయన మాట్లాడుతూ..కార్మికుల హక్కులు, భద్రత,సామాజిక రక్షణకు హాని కలిగించే విధంగా ఈ చట్టాల అమలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే,జేబీసీసీఐని తక్షణమే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా సమావేశంలో బలంగా లేవనెత్తారు.కోల్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం నుండి ఈ అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. అయితే,యాజమాన్యం ఈరెండు ముఖ్యఅంశాలపై సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకుండా, తదుపరి సమావేశానికి వాయిదా వేసినట్లు సమాచారం.ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికుల హక్కులు, గని కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని సమావేశంలో స్పష్టం చేసింది.భవిష్యత్తులో కూడా ఈ డిమాండ్లను మరింత బలంగా లేవనెత్తుతామని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.ఈ పరిణామంతో కోల్ రంగ కార్మికుల్లో అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ..

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు..

జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే -ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన.

హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.

కలెక్టర్,డీఈఓ,లకు ధన్యవాదాలు..

జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా



**శేరిలింగంపల్లి,జూన్05(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లాశాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50శాతం రాయితీ ఇవ్వాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం గురువారం తీసుకెళ్లటంతో ఈమేరకు జిల్లా విద్యాధికారి శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.ఉత్తర్వు కాపీలను డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషాకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి,అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,డిఈఓ వెంకటేశ్వర్లుకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా ధన్యవాదాలు తెలిపారు.ఈ ఆదేశాలు అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.ఈ మేరకు ఆయా మండలాల ఎంఈఓలకు కుడా సూచిస్తామని,ఉత్తర్వు కాపీలను పంపిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారాటీ రవి,జర్నలిస్ట్ నేతలు కరుణాకర్,భాస్కర్, భార్గవ్,శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన వ్యసనం,కుటుంబ వివాదాల నేపథ్యంతో వ్యక్తి ఆత్మహత్య





**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)** మద్యానికి బానిస కావడంతో ఏర్పడిన కుటుంబ కలహాల నేపద్యంతో చివరకు ఓవ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మందమర్రి మండలంలోని సండ్రోన్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన ఏదుల రాజ్‌కుమార్ (28)కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అయితే గత కొంతకాలంగా మద్యపానానికి అలవాటు పడిన అతను,ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ కలహాల సమస్యలతో తరచూ మనస్తాపానికి లోనవుతున్నాడు.ఈ క్రమంలో గురువారం రాత్రి భోజనం చేసిన అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజ్‌కుమార్ తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు అతని కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని ఓ వేపచెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన స్థితిలో ఆయనను స్థానికులు గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులు,పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య,చిన్న కుమార్తె ఉన్నారు.ఆయన భార్య ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణిగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడి తల్లి ఏదుల లస్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## అనుమానాస్పద మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**మందమర్రి,జూన్05 (సూర్యరేఖ)** పట్టణంలోని అంగడిబజార్ ప్రాంతంలో ఓవ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల వివరాల ప్రకారం,కనగర్తి గ్రామానికి చెందిన సంపతి అనే వ్యక్తి తన బావమరిది మారం రామకృష్ణ(46) మృతిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు బీఆర్ఎస్ నాయకుడిగా గుర్తింపు పొందిన రామకృష్ణ,అంగడిబజార్‌లోని తన నివాసంలో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం.శుక్రవారం ఉదయం ఆయనకు ఫోన్ చేసిన స్నేహితులకు స్పందన లేకపోవడంతో అనుమానం కలిగింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమికంగా మృతుడికి ఎలాంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేవని, వడదెబ్బ లేదా ఇతర అనారోగ్య కారణాల వల్ల మృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపిన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## గడపగడపకు చేరిన బడిబాట..

బ్యాండు మేళాలతో వినూత్నంగా బడిబాట కార్యక్రమం..

తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన





**చెన్నూర్,జూన్05(సూర్యరేఖ)** బడిబాట కార్యక్రమంలో భాగంగా భీమారం మండలంలోని ఎంపీపీ ఎస్ ఆర్కేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దరిపెల్లి స్వరూప, ఉపాధ్యాయుడు రవీంద్రాచారి, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో గ్రామంలో వినూత్నంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్యాండు మేళాలతో గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రతి ఇంటికి పాఠశాల కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించిందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026--27విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21రకాల విద్యా సామగ్రి, అల్పాహారం,పాలు,మధ్యాహ్న భోజనంతో పాటు రాగిజావ అందించనున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల చేరికలు పెరగడంతో పాటు విద్యాభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మేస్త్రీలు,సెంట్రింగ్ కార్మికులు కలిసి పనిచేస్తేనే నగరాభివృద్ధి..

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** భవన నిర్మాణ కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్ నాచారం డివిజన్‌కు చెందిన యూనియన్ నాయకులు గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి,ఈ నెల 8వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు మద్దతు ప్రకటించాలని కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ. ..గృహ నిర్మాణ రంగంలో మేస్త్రీల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు."మేస్త్రీ హఠావో" వంటి నినాదాలు సమంజసం కావని,మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు మరియు నిర్మాణ రంగ కార్మికులంతా కలిసికట్టుగా పనిచేస్తేనే నగర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అలాగే, యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, సభ విజయవంతం కావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు,గౌరవాధ్యక్షులు పీవీ సుబ్బారావు, యూనియన్ అధ్యక్షులు టి.కృష్ణ,ఉపాధ్యక్షులు కుంచాల శ్రీనివాసరావు,దిండి శీను,ప్రభాకర్,ఎం. మాధవ్,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి..

సిపిఐ(ఎంఎల్)మాస్ లైవ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి

**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** ఆరు గాలం కష్టపడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతుకు నష్టం తెచ్చే నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైవ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అన్నారు.ఏఐయూకెఎస్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కల్తీ లేని విత్తనాలను,ఎరువులను పురుగు మందులను రైతాంగానికి అందించాలని,కల్తీ విత్తనాలు అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కచ్చితంగా శిక్షించాలని అన్నారు.రైతులకు అవసరమగు పంట రుణాలను సకాలంలో అందించి ప్రైవేట్ అప్పుల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ పంట గిట్టుబాటు ధర చట్టాన్ని చేసి అమలు చేయాలని,పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహారించుకోవాలని లేదంటే ఢిల్లీ తరహాలో రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన చేయక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,ఉదయ్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా'మాకే నాంపే ఏక్ పెడ్' కార్యక్రమం..



పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత
పోతగాని గోపాల్ గౌడ్

**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వం12సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్త పిలుపులో భాగంగా మేడ్చల్ అర్బన్ జిల్లాలో “మాకే నాంపే ఏక్ పెడ్” (అమ్మ పేరిట ఒక మొక్క)కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాచారం హెచ్ఎంటినగర్ డివిజన్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ స్వయంగా మొక్కలు నాటి,నీళ్లు పోశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..."ప్రధాని ప్రభుత్వ కార్యక్రమం కాదు,అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.కన్నతల్లిని ఎంతగా గౌరవిస్తామో,మనకు ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతిని కూడా అంతే గౌరవించాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.”



?పర్యావరణ పరిరక్షణ--జీవన వేదం: పెరుగుతున్న కాలుష్యం,గ్లోబల్ వార్మింగ్(భూతాపం)బారి నుంచి మానవాళిని కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం ఒక్కటే ఏకైక మార్గమని గోపాల్ గౌడ్ స్పష్టం చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని,పచ్చని వాతావరణాన్ని అందించడం మన కర్తవ్యమన్నారు. గత 12ఏళ్లలో మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు,పర్యావరణ పరిరక్షణకు, అడవుల పెంపకానికి పెద్దపీట వేసిందని ఆయన కొనియాడారు.ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద కనీసం ఒక మొక్కనైనా నాటాలని,కేవలం నాటడమే కాకుండా అది వృక్షంగా మారేంత వరకు సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని జిల్లా ప్రజలకు, యువతకు, పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లం చంద్రమౌళి,బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి,జవాజీ శ్రీధర్ రెడ్డి,గంధ మల్ల గోపి,మోర నర్సింహారెడ్డి, చంద్రయ్య,వెంకటరెడ్డి, వెంకన్న,ఆంజనేయులు,సుభాష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాథోడ్ భీంరావును సన్మానించిన బంజారా రచయిత వేదిక సభ్యులు

**ఉట్నూర్,జూన్05(సూర్యరేఖ)** బంజారా రచయితల వేదిక-ఆదిలాబాద్ జిల్లా తరపున ఇటీవల ఎన్నికైన అల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన రాథోడ్ భీంరావు, సాంస్కృతిక కార్యదర్శిగా నియామకం అయిన కవన కోకిల బంకట్ లాల్,లకు శుక్రవారం ఉట్నూర్ మండలంలోని పాత ఉట్నూర్ ఎల్బీనగర్ లో రచయిత వేదిక సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా రచయిత వేదిక వేదిక అధ్యక్షులు ఇందల్ సింగ్ మాట్లాడుతూ...ఇప్పటికే ఎంతో మందిని అనేక రకాలుగా ఆదుకున్న వ్యక్తిత్వం కలిగిన వారుగా గుర్తింపు ఉండి,ఇటీవల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా బంజారా జాతి ఔన్నత్యం కోసం నిరంతరం కృషి చేస్తారని,ఆశిస్తూ ఎల్లవేళలా అనుబంధంగా ముందుకు సాగుతుందన్నారు. సాంస్కృతిక కార్యదర్శిగా నియామకం అయిన కవన కోకిల బంకట్లాల్ మాట్లాడుతూ...సమాజంలోని పెద్దలు,మేధావులు, మహిళలు,యువకులు, విద్యావంతులను ఏకం చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో ముందుకు సాగుతామన్నారు. రాథోడ్ భీంరావు మాట్లాడు



తూ...ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని,ప్రజల కష్ట సుఖాల్లో,జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే క్రమంలో ముందు వరుసలో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి జాధవ్ ధరంసింగ్ ఉపాధ్యక్షులు పవార్ వినోద్,లు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ కష్టాలు పట్టించుకోండి.

బీఆర్ఎస్ పార్టీ మాచి రాష్ట్ర కార్యదర్శి నిర్ధం భాస్కర్ గౌడ్

జాతీయ రహదారి మూసివేతతో ప్రజలకు ప్రత్యామ్నాయాలు కరువు

గుంతలమయమైన రోడ్లతో పెరుగుతున్న ప్రమాదాలు

వర్షాకాలం,స్కూళ్ల ప్రారంభంతో మరింత ఇబ్బందులు..

ట్రాఫిక్ సీఐ నాగరాజుకు వినతిపత్రం అందజేత

**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ కోరారు.ఉప్పల్ రింగ్ రోడ్డులోని జాతీయ రహదారి మూసివేతతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం స్థానిక ట్రాఫిక్ సీఐ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2018లో ప్రారంభమైన వరంగల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడం వల్ల ఉప్పల్ ప్రజలు ఎన్నేళ్లుగానో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతుండగా,తాజాగా జాతీయ రహదారిని మూసివేయడంతో ట్రాఫిక్ సమస్యలు మరింత జటిలంగా మారాయని అన్నారు.ఈనెల 7న ఉప్పల్ బాగాయత్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో ఈసమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కారచర్యలు చేపట్టాలని కోరారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో పాటు త్వరలో పాఠశాలలుతెరుచుకోనున్న నేపథ్యంలో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు.జాతీయ రహదారి మూసివేతకు ప్రత్యామ్నాయంగా చూపిస్తున్న అంతర్గత రోడ్లు సైతం గుంతలమయంగా మారి మరమ్మతుల్లో ఉండటంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.రోడ్లపై గుంతలు, ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రమాదాల సంఖ్య పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేసిన భాస్కర్ గౌడ్,ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. జాతీయ రహదారిని సాధ్యమైనంత త్వరగా ప్రజలకు



అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు.

బజాజ్ జగన్ గౌడ్ మాట్లాడుతూ... ఉప్పల్ ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం..

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి





**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ. ..సిఎం రిలీఫ్ ఫండ్ పేద,మధ్య తరగతి ప్రజలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతుందన్నారు.సిఎం సహాయనిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.పేద ప్రజలను ఆదుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు .అనారోగ్యంతో బాధపడుతున్న అనేక నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంధసిరి భిక్షపతి,చెన్నూరు మహేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న ఏరియా హాస్పిటల్




**రామకృష్ణాపూర్,జూన్05(సూర్యరేఖ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ విశిష్ట ఘనత సాధించింది.ప్రభుత్వ రంగ ఆసుపత్రుల విభాగంలో హెల్త్ కేర్,పరిశుభ్రత (క్లీన్లినెస్), పర్యావరణహిత చర్యల అమలులో అత్యుత్తమ పనితీరు కనబరిచి రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకుంది .ఆసుపత్రిలో పర్యావరణ పరిరక్షణ, హరిత కార్యక్రమాల అమలు,వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ,ప్లాస్టిక్ నియంత్రణ,పరిశుభ్రమైన ఆసుపత్రి వాతావరణం కల్పించడం,అలాగే పరిసరాల అభివృద్ధి వంటి అంశాల్లో చూపిన ప్రత్యేక కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది,ఇతర ఉద్యోగులను ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది. భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ ఘనత సాధనలో సహకరించిన ప్రతి ఉద్యోగి,అధికారి,ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడిన వారందరికీ డివైసీఎంఓ ఎం. మధు కుమార్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## మొక్కలు నాటిన ఎంపి ఈటెల,ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్,జూన్05(సూర్యరేఖ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయలోని ఫారెస్ట్ లో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.ప్రకృతి మనకు ప్రసాదించిన అమూల్యమైన సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.పచ్చదనాన్ని పెంపొందిస్తూ, కాలుష్యాన్ని తగ్గిస్తూ,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు.మనం నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు ఆరోగ్యకరమైన జీవనానికి భరోసా అవుతుందన్నారు.మానవాళి మనగడకు చెట్లు జీవనాధారం,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలి అని అన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని,మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో,వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం అంతకంటే ముఖ్యమైనది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట చెరువు నీటి అక్రమ తరలింపుపై అధికారుల చర్య..





పైప్‌లైన్ ధ్వంసం చేసిన ఇరిగేషన్,రెవెన్యూశాఖ అధికారులు

**మేడ్చల్,జూన్05(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్ పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని శామీర్‌పేట చెరువు నుంచి అక్రమంగా భారీ కాలువ తవ్వి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలిస్తున్న ఓ ప్రైవేట్ వ్యక్తిపై ఇరిగేషన్,రెవెన్యూశాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు ఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారు. శామీర్‌పేట పెద్ద చెరువు నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఓ ప్రైవేట్ వ్యక్తి నీటిని తన వ్యవసాయ క్షేత్రానికి తరలిస్తున్నాడనే ఫిర్యాదులు రావడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్ రెడ్డి, జీపీఓ సునీత,ఇరిగేషన్ ఇన్‌స్పెక్టర్ ఈర్షద్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్,రెవెన్యూ శాఖల నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా చెరువు నుంచి నీటిని తరలించేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పైప్‌లైన్ నిర్మాణాలను ధ్వంసం చేశారు. ప్రభుత్వ జలవనరులను అక్రమంగా వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. చెరువులు,కుంటలు వంటి ప్రజా జలవనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..



లయన్స్ క్లబ్ సభ్యులు



**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొత్తుకు సుదర్శన్, నర్సింగరావు అన్నారు. ఊరు మందమర్రి గ్రామంలోని రామాలయ ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యోగ పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలని, నిత్య యోగాతో అనేక రకాల రుగ్మతలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 10వ తేదీతో శిక్షణా కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో,శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన అభ్యర్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొదటి,రెండవ,మూడవ బహుమతులు అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ గ్రామంలో నరసింగరావు--ప్రణతి దంపతుల ఆధ్వర్యంలో యోగాతో పాటు పిరమిడ్ ధ్యానం శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూసాల వెంకటరత్నం,పోలు శ్రీనివాస్, జాకీర్,అనిత, లూథర్,ఆలయ పూజారి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమ్మర్ ఇస్లామిక్ తాలీమ్ క్యాంప్ ముగింపు..

మస్జిద్-ఏ-కుతుబ్ షాహీ సమ్మర్ క్యాంప్ విజయవంతం



**ఉప్పల్,జూన్05(సూర్యరేఖ)** రామంతాపూర్‌లోని మస్జిద్-ఎ-కుతుబ్ షాహి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ ఇస్లామిక్ తాలీమ్ క్యాంప్--2026 విజయవంతంగా ముగిసింది. మే 1నుండి జూన్ 4వరకు జరిగిన ఈ శిబిరంలో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని ఇస్లామీయ విలువలు,ఖుర్ఆన్ పఠనం,నమాజ్ ప్రాముఖ్యత,ఇస్లామీయ నైతిక బోధనలు మరియు మంచి ప్రవర్తనకు సంబంధించిన అంశాలను అభ్యసించారు. శిబిరం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లల్లో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పిల్లలు నేర్చుకున్న ఇస్లామిక్ విద్యను తమ దైనందిన జీవితంలో ఆచరించాలని, సమాజానికి ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని పెద్దలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు ఎం.డి.తౌఫీక్, జనరల్ కార్యదర్శి జహంగీర్ పాషా,మసీదు కమిటీ సభ్యులు,మస్జిద్ ఇమామ్ హాఫిజ్ మొహమ్మద్ రషీద్ ఉర్ రహ్మాన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ శిబిరం ద్వారా పిల్లల్లో మతపరమైన అవగాహనతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యతలపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో "వృక్షో రక్షతి రక్షితః"కార్యక్రమం..



**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ మందమర్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో "వృక్షో రక్షతి రక్షితః" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు"ఏక్ పేడ్ మాకే నామ్"కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు,పట్టణ ఇంచార్జిగా నియమితులైన అక్కల రమేష్ హాజరై తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వేప,రావి, మర్రి,కానుగ వంటి ఔషధ,నీడనిచ్చే మొక్కలు కలిపి 10కి పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మందమర్రిని హరిత పట్టణంగా మార్చే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతునూరి రాజేందర్,సీనియర్ నాయకులు రోడ్డ మోహన్,పట్టణ ప్రధాన కార్యదర్శి శనిగరపు శ్రీనివాస్,కార్యదర్శి దుర్గం సత్యంబాబు, బొద్దున ఓంప్రకాష్,గణపతి,శంకర్,తిరుపతి,ప్రవీణ్, మల్లేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి జామతోట దగ్ధం.. రైతుకు భారీ నష్టం



**కారేపల్లి,జూన్05(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని భజ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కల తండా గ్రామంలో శుక్రవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు వాంకుడోత్ గన్యకు చెందిన 1ఎకరం 12 గుంటల విస్తీర్ణంలో ఉన్న జామ తోట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో మంటలకు ఆహుతైంది. స్థానికుల కథనం ప్రకారం...ఒక్కసారిగా ట్రాన్స్‌ఫార్మర్‌లో భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో చెలరేగిన మంటలు సమీపంలోని జామ తోటను చుట్టుముట్టాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో తోటలోని జామ చెట్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో రైతు గన్యకు లక్షల రూపాయల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. సంఘటన సమాచారం అందుకున్న గ్రామస్థులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తోట పెద్ద ఎత్తున దగ్ధమైంది. ఎన్నో సంవత్సరాల శ్రమతో పెంచుకున్న పండ్ల తోట కళ్లముందే కాలిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి,బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వం,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతుకు న్యాయం చేయాలి"అని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## మోదీ సుపరిపాలనకు గుర్తుగా.." అమ్మ పేరిట ఒక్క మొక్క"

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

మేడ్చల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కల నాటిన నాయకులు..

ప్రతి కార్యకర్త ఒక మొక్కను నాటి సంరక్షించాలి..

జల్లి శైలజ హరినాథ్

పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్..

గౌరారం జగన్ గౌడ్




**మేడ్చల్,జూన్05(సూర్యరేఖ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని,ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవాల సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో "అమ్మ పేరిట ఒక్క మొక్క"(ఏక్ పేడ్ మా కే నామ్)కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం గత 12సంవత్సరాలుగా అభివృద్ధి,సంక్షేమం,మౌలిక వసతులు,జాతీయ భద్రత,మహిళా సాధికారత తదితర అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. దేశ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు."అమ్మ పేరిట ఒక్క మొక్క"కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి ప్రకృతికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమ కో-కన్వీనర్,మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ నేటి సమాజానికి అత్యవసర అవసరమని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను అరికట్టాలంటే మొక్కల పెంపకం ఒక్కటే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.

# భూమికోసం గిరిజన మహిళపై హత్యాయత్నం...

200 పామ్ ఆయిల్ మొక్కలు కోసం ధ్వంసం..
కులం పేరుతో దుషిస్తూ మేరమ్మయాడి గుడి కూల్చివేశారని ఆరోపణలు..

**కారేపల్లి,జూన్05(సూర్యరేఖ)** లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఎస్టీ అందులో మహిళ అనికూడా చూడకుండా దాడి చేసిన సంఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో తీవ్ర సంచలనంగా మారింది.కోర్టు ఆదేశాలు,పోలీసు రక్షణ ఉత్తర్వులు అమల్లో ఉండగానే భూమిలోకి అక్రమంగా ప్రవేశించటమే కాకుండా యజమానిపై దాడి చేసి పామ్ ఆయిల్ తోటలోని సుమారు 200 ఫామ్ అయిల్ మొక్కలను ధ్వంసం చేయడంతో పాటు గిరిజనుల ఆరాధ్య దైవమైన మేరమ్మయాడి గుడిని కూల్చివేశారని బాధితురాలు బానోత్ లక్ష్మి ఆరోపించారు.బాధితురాలి కథనం ప్రకారం. ..హైకోర్టు, భద్రాచలం మొబైల్ కోర్టు జారీ చేసిన పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ అమల్లో ఉన్నప్పటికీ, కొందరు వ్యక్తులు బలవంతంగా భూమిలోకి ప్రవేశించి దాడికి పాల్పడ్డారు.గిరి వికాస్ పథకం కింద సాగుచేస్తున్న 200పామ్ ఆయిల్ మొక్కలను పీకి వేయడంతో రూ.6లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు.అంతేకాకుండా,అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసి సాక్ష్యాలను మాయం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.ఈ ఘటనలో గిరిజనుల కులదైవమైన మేరమ్మ యాడి గుడి,విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తనపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని,వీడియో తీస్తున్న మొబైల్ ఫోన్‌తో పాటు ఒంటిపై ఉన్న సుమారు రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలను లాక్కున్నారని ఆరోపించారు.







అంతేకాకుండా "గిరిజన దానివి నీకెందుకు భూమి" అంటూ కులం పేరుతో దూషించారని వాపోయారు. దాదాపుగా 15లక్షల పైగా నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయారు.దీనిపై పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ చేసి కులంతో దూషిస్తూ ఎస్టీ మహిళను చూడకుండా దాడి చేసి హత్యయత్నానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని పోలీసులను వేడుకున్నారు.ఇదిలా ఉండగా దాడి విషయాన్ని తెలుసుకున్న గిరిజన సంఘాలు దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ దాడి విషయాన్ని జిల్లా ఎస్పీతో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

## యువ పర్వతారోహకుడు భూక్యాయశ్వంత్ నాయక్ కు ఐటిబిపి ఐజీ అకున్ సభర్వాల్ అభినందనలు..





**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** లడఖ్‌లోని లేహ్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి)నార్త్-వెస్ట్ ఫ్రాంటియర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అకున్ సభర్వాల్ ఐపీఎస్‌ను తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యా తండాకు చెందిన యువ పర్వతారోహకుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల నోమాడ్స్ పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించడంతో పాటు,ఇప్పటివరకు ఎవరూ అధిరోహించని పేరులేని మరో శిఖరాన్ని జయించినందుకు అకున్ సభర్వాల్ యశ్వంత్ నాయక్ ను అభినందించారు.యాత్ర ప్రారంభానికి ముందు కూడా ఐటిబిపి కార్యాలయంలో అకున్ సభర్వాల్‌ను కలిసినట్లు యువ పర్వతారోహకుడు తెలిపారు.ఆ సమయంలో ఆయన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ప్రోత్సాహకరమైన సూచనలు,శుభాకాంక్షలు అందించారని పేర్కొన్నారు.ఆ ప్రోత్సాహమే కఠినమైన పర్వతారోహణ యాత్రలో తనకు ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.యాత్ర అనంతరం జరిగిన భేటీలో పర్వతారోహణ అనుభవాలు,ఎదురైన సవాళ్లు,శిఖరారోహణ విశేషాలను ఐజీ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా లక్ష్యసాధన కోసం చూపిన పట్టుదల అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా అకున్ సభర్వాల్ మాట్లాడుతూ...యువత సాహస క్రీడల్లో రాణించడం అభినందనీయమని,కఠిన పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యాలను సాధించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ యువ పర్వతారోహకుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యువ పర్వతారోహకుడు మాట్లాడుతూ...అకున్ సభర్వాల్ వినయం, ఆప్యాయత,ప్రోత్సాహం తనను ఎంతో ప్రభావితం చేశాయని తెలిపారు.దేశ సరిహద్దులను కాపాడే బాధ్యతల మధ్య కూడా యువత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు.ఆయన అందించిన ప్రోత్సాహం,ఆశీర్వాదాలు భవిష్యత్ సాహస యాత్రల్లో స్ఫూర్తిగా నిలుస్తాయని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

### ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి:

డీసీపీ ఏ.భాస్కర్




**బెల్లంపల్లి,జూన్05 (సూర్యరేఖ)** కాసిపేట్,ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను తెలుసుకోవడంలో ప్రతి కానిస్టేబుల్ కీలక పాత్ర పోషించాలని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాసిపేట్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించిన ఆయన,స్టేషన్ నిర్వహణ,పెండింగ్ కేసులు,రౌడీషీటర్లు,అనుమానితుల రికార్డులను పరిశీలించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన డీసీపీ,బాధితుల ఫిర్యాదులపై పారదర్శకంగా,నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించి శాంతిభద్రతల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను వివరించి వాటి ఏర్పాటుకు ప్రోత్సహించాలని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,మందమర్రి సీఐ పర్స రమేష్,కాసిపేట్ ఎస్సై ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

### త్రిశూలం గుర్తుకు ఓటు వేసి తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ను గెలిపించుకొందాం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్05 (సూర్యరేఖ)** ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ మరియు అభివృద్ధి కోసం నిరంతరం పని చేసే తెలంగా ణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ గెలుపుకోసమై ఉద్యోగులారా సీరియల్ నం.2 త్రిశూలం గుర్తుకు ఓటు వేసి తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ను గెలిపించాలని కార్వాన్ నియోజకవర్గం ,జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఐందాల మిత్ర కృష్ణ పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...జూన్ 6న జరగనున్న యూనియన్ ఎన్నికల్లో ఉద్యోగుల ఐక్యతను చాటుతూ,యూనియన్ బలోపేతం చేసి,మన హక్కుల సాధనకు మరియు ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి కలిసి ముందుకు సాగుదాం అని అందుకోసమై మీ అమూల్యమైన ఓటును సీరియల్ నం.2త్రిశూలం గుర్తుకు వేయాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.ఎన్నికల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ విజయ దుందుభి మ్రోగాలని మిత్ర కృష్ణ జలమండలి ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

### నకిలీ నంబర్ ప్లేట్ ఉపయోగించిన నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్05 (సూర్యరేఖ)** హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ నకిలీ నంబర్ ప్లేట్ను ఉపయోగిస్తున్న నిందితుడు గుర్తించి లంగర్ హౌస్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి,నకిలీ నంబర్ ప్లేట్ ఉపయోగించినందుకు గోల్కొండ,నయా ఖిల్లాకు చెందిన నిందితుడు షేక్ అలీ 37,అదుపులోకి తీసుకున్నారు.తనిఖీల సమయంల నిందితుడు షేక్ అలీ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన చలాన్ల జరిమానాల నుండి తప్పించుకోవడానికి తన ద్విచక్ర వాహనం హోండా యాక్టివాకు నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ను ఉపయోగించినట్లు కనుగొనబడింది.నిందితుడు షేక్ అలీ ఈ నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ను ఉపయోగించి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడటం వల్ల,ఆ నంబర్ గల అసలైన/చట్టబద్ధమైన వాహన యజమాని అనూప్ కుమార్ గుప్తాకు చెందిన వాహనం నంబర్ పై తప్పుగా ట్రాఫిక్ చలాన్లు జారీ అయ్యాయని లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయబడింది.వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా పౌరులు వెబ్సైట్ ద్వారా గానీ,ఈమెయిల్ ఐడీ ద్వారా గానీ,లేదా ఈ చలాన్ ట్రాఫిక్ వాట్సాప్ మొబైల్ నంబర్ 8712661690 ద్వారా గానీ నివేదించాల్సిందిగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)డి. జోయల్ డేవిస్ ప్రజలను కోరడమైనది.

### ఘనంగా దుర్గాప్పగారి రాధాకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు..






**నర్సాపూర్,జూన్ 05(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గప్పగారి రాధాకృష్ణగౌడ్ 48వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాల తో నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచునూరి శ్రీశైలం యాదవ్, కొండి దుర్గేష్,మన్నె వెంకటేశం,ఎల్ఐసి కృష్ణ. మల్లేష్, పెంటమ్మ,రాజ్ సంతోష్,కుమార్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

### నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు..ఇద్దరు నిందితులను అరెస్ట్



**మందమర్రి,జూన్05( సూర్యరేఖ)** మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా ముఠా బయటపడింది.వానాకాలం సీజన్ ప్రారంభమ వుతున్న సమయంలో రైతులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాన్ని పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడితో అడ్డుకున్నారు.ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ కాగా,సుమారు 30కిలోల నకిలీ విత్తనాలు,వాటిని తరలించేందుకు ఉపయోగించిన కారు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన సమాచారం ప్రకారం...రామన్ కాలనీ బ్రిడ్జ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా విత్తనాల రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో స్విఫ్ట్ డిజైర్ కారు(నంబర్ టిఎస్ 19 హెచ్ 5554)ను ఆపి పరిశీలించగా ఎలాంటి రశీదులు, అనుమతి పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ కేసులో శ్రీపతి నగర్‌కు చెందిన మహమ్మద్ సాహెబ్ జానీ (54),మహమ్మద్ అఫ్రోజ్ (29)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.విచారణలో వీరు తక్కువ ధరకు విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అధిక ధరకు విక్రయించి లాభాలు పొందాలనే ఉద్దేశంతో ఈ వ్యాపారం చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది.బైంసాకు చెందిన అబ్దుల్ రజాక్ వద్ద నుంచి కిలో రూ.1000కు విత్తనాలు తీసుకుని,వాటిని కిలో రూ.2500 వరకు అమ్మేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది.అలాగే ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ సంచులను ఉపయోగించి రైతులను మోసం చేస్తున్నట్లు కూడా బయటపడింది.ఈ చర్యలో కీలక పాత్ర పోషించిన ఎస్సై గోపతి నరేష్,కానిస్టేబుళ్లు రాకేష్,చైతన్యలను సీఐ పర్స రమేష్ అభినందించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వానాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని,గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని, అనుమానాస్పద విక్రయాలపై వెంటనే పోలీసులకు కానీ వ్యవసాయశాఖకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు

-జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్



**దామరగిద్ద,జూన్05(సూర్యరేఖ):**నకిలీ విత్తనాలను ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఆదేశించారు.శుక్రవారం మండలంలోని ఆగ్రోస్ హాకా,రైతు కేంద్రాలను ఇతర ఫెర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా విత్తనాలు ఎరువులను వాటి నాణ్యతను పరిశీలించారు.రైతుల ఆధార్ కార్డుతో ఎరువుల విక్రయాలను ఈపాస్ లో విదిగా నమోదు చేయాలని పత్తి కంది పెసర,వరి విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో రైతులు కంపెనీ లేబుళ్లను నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని,కొనుగోలు సమయంలో విధిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.ఖరీఫ్ సాగులో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లను ఆదేశించారు.రైతులు నకిలీ విత్తనాలను కొనుగులు చేసి మోసపోవద్దని,నకిలీ విత్తనాలను అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ ఉన్నారు.

## ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి చొరవ

తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు,బాపన్ పల్లి గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్



**దామరగిద్ద,జూన్05(సూర్యరేఖ):** బాపన్ పల్లిలో చెరువు కట్టపైన ఉపాధి హామీ కూలీలతో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు,బాపన్ పల్లి గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడారు.ఉపాధి హామీ ద్వారా చెరువు లో పని చేస్తున్న కూలీల సమస్యలు తెలుసుకున్న సర్పంచ్ సీనన్న,రోజు రూ.307 కూలీ పడుతుందని టెక్నికల్ అసిస్టెంట్ మాణిక్యప్ప,టివో రవి కుమార్ తెలిపారు.హాజరు విషయంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని కూలీలు చెప్పారన్నారు.ఎవరైనా గడ్డం పెంచిన,తల గుండు చేసుకున్నా కూలీల హాజరు ఆన్లైన్ తీసుకోవడం లేదని చెప్పారు.ఈ విషయం అక్కడే ఉన్న ఉపాధి హామీ అధికారులను సర్పంచ్ శీనన్న అడుగగా ఆధార్ కార్డు లింక్ అయ్యి ఈ-కేవైసి చేసిన ఫోటో ఉంటే హాజరు క్యాప్ చర్ చేస్తుందన్నారు.ఉపాధి హామీ యాప్ ఫోటో తేడా ఉంటే హాజరు పడదు మళ్ళీ ఈ- కేవైసి చేయాలని అధికారులు చెప్పారు.ఈ విధంగా కొన్ని సాంకేతిక సమస్యలు అధికమించి ఈ పథకాన్ని చక్కగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బిందు రాణి,ఉపాధి కూలీలు,ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి విజేతలకు సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ అందజేసిన ఎస్సై శ్రీధర్



**రామకృష్ణాపూర్,జూన్05(సూర్యరేఖ)** ఇటీవల నిర్వహించిన కిక్‌బాక్సింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను ఎస్సై శ్రీధర్ అభినందించి విజేతలకు సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ అందజేశారు.స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం,పార్క్‌లో కరాటే,సెల్ఫ్ డిఫెన్స్ వేసవి శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఎస్సై శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన,క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.కష్టపడి సాధన చేస్తే క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని,పోలీసుశాఖ తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి చదువుతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ విద్యను నేర్చుకోవాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో ఉపయోగకరమని,ఇది ఆరోగ్యంతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని వివరించారు. చదువు,ఉద్యోగాల రీత్యా ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో ఉపయుక్తమని ఆయన పేర్కొన్నారు.క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్ సేవలను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ కార్యాలయంలో 100 మొక్కల నాటింపు



**మందమర్రి,జూన్05(సూర్యరేఖ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పురపాలక సంఘం కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో శుక్రవారం 100మొక్కలను నాటారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారమని పేర్కొన్నారు.పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యం పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అడవుల నరికివేతను అడ్డుకుని పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని సూచించారు."ప్రకృతిని ప్రేమించండి--పర్యావరణాన్ని రక్షించండి.ప్రకృతి మనం చేసిన మేలును వంద రెట్లు తిరిగి అందిస్తుందని అన్నారు.భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని, చెయ్యి చెయ్యి కలిపి పచ్చని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం"అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి.రాజేశ్వరి,టిపిబిఓలు మనోజ్,సాయి నిఖిల్,రాజ్‌కుమార్,సీనియర్ అసిస్టెంట్లు ఏ.రాణి,ఈ.రాజేశ్వరి,జూనియర్ అసిస్టెంట్లు ఈ.వసంత్,విమల రాణి,పున్నం చందర్, బి.ప్రదీప్,వినయ్ శామ్యూల్, సి.హెచ్. ప్రదీప్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. గోపి కృష్ణ,సిస్టమ్ మేనేజర్ ఎ.శిరీష్,డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి.శ్యాంబాబు తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోళ్లు స్పీడప్ కావాలి..

అదనపు కలెక్టర్ నగేష్..



**రామాయంపేట,జూన్05(సూర్యరేఖ)** జొన్నల కొనుగోళ్లు స్పీడప్ చేయాలని,వరి ధాన్యం అన్లోడింగ్ త్వరగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం రామాయంపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..జొన్నల కొనుగోళ్లు స్పీడప్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.జొన్నల కొనుగోళ్లలో ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని,జొన్న రైతుల అకౌంట్లో చెల్లింపులు సక్రమంగా చేయాలన్నారు.వరి ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అధికారులు పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే భావితరాలకు భవిష్యత్తు..

బాల్య తండా సర్పంచ్ జరుపుల కాలు నాయక్



**మరిపెడ,జూన్05(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడంతోనే భావితరాలకు భవిష్యత్తు అని సర్పంచ్ జరుపుల కాలు నాయక్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండా గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.సర్పంచ్ కాలునాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ,గ్రామ పరిశుభ్రత,మొక్కల పెంపకం,ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,పచ్చదనం పెంపొందించడమే కాలుష్య నియంత్రణకు,వాతావరణ సమతుల్యతకు ప్రధాన మార్గమన్నారు.ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు.పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి,భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవ గ్రామసభ..

తడి-పొడి చెత్త వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం సాధ్యం..

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్



**కారేపల్లి,జూన్05(సూర్యరేఖ)**అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ భూక్యరంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ,చెత్త నిర్వహణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం వల్ల గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని వివరించారు. ప్రతి కుటుంబం చెత్త వర్గీకరణలో భాగస్వాములు కావాలని సూచించారు.సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు.చెట్ల పెంపకం,ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ,పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పీహెచ్‌సీ వైద్యాధికారి, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన చైర్‌పర్సన్



**రామకృష్ణాపూర్,జూన్05(సూర్యరేఖ)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పులు,పర్యావరణ అసమతుల్యత కారణంగా భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని చెట్లు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు."పచ్చని చెట్లు-- ప్రగతికి మెట్లు"అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో,కార్యాలయాల్లో,ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనంతో కూడిన వాతావరణం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,అందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

పాల్గొన్న బిజెపి నాయకులు వై.శ్రీధర్



**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)** పర్యావరణాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరులపై ఉందని గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై.శ్రీధర్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాజేంద్రనగర్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు నరేంద్రమోడీ పిలుపుమేరకు మాకే నాంపె ఏక్ పెడ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని,కాలుష్యాన్ని నివారించాలని,నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు మన తల్లి పేరును ఒక మొక్క నాటాలని,దాన్ని కాపాడాలని,ప్రజలకు ఆక్సిజన్ ను ఇచ్చే ప్రయత్నం చేయాలని,కాలుష్యాన్ని నివారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.రవీందర్,లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీరాజ యాదవ్,డివిజన్ కార్యదర్శి కే.శశిధర్,యువమోర్చా కార్యదర్శి అరుణ్ కుమార్,సూరి, మల్లేష్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల గొప్పతనాన్ని పర్యాటకులకు ప్రాచుర్యం కల్పించాలి..

మెదక్ ఫారెస్టను టూరిస్ట్ హబ్ గా రూపొందించాలి..

జిల్లావ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ యారీకి

పటిష్ట ప్రణాళిక..

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్

200చెట్లతో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ప్రారంభోత్సవం..

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







**రామాయంపేట,జూన్05(సూర్యరేఖ)** 99రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్)హైదరాబాదు నుండి రత్నాకర్,డిఎఫ్ఓ జోజి,డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వేణు,సంబంధిత ఎఫ్ఆర్ఓ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు యాదగిరి,శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి,ఉపసర్పంచ్ ప్రసాద్,లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి,పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.అనంతరం అటవీశాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏక్ పెడ్ మాకేనామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం అన్నారు.ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని,ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో పెంపొందుతుంది అన్నారు.మొక్కలు నాటుతున్నప్పుడు,మీ అమ్మ ప్రేమను,త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని హితవు పలికారు.మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు.అటవీ సంపద సంరక్షణ,జీవ వైవిధ్యం పరిరక్షణ,వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు.జిల్లాలో 24 శాతం అటవీ సంపద ఉందని,జిల్లాలో నర్సాపూర్,వడియారం, పరికిబండ,మనోరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను హైలెట్ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ..జిల్లాలో వరల్డ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని దైవంగా పూజించే సంస్కృతి మనది..



బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)**ప్రకృతిని కేవలం వనరుగా కాకుండా, సాక్షాత్తూ దైవస్వరూపంగా,జగన్మాతగా పూజించే మహోన్నతమైన హిందూ సనాతన ధర్మ సంస్కృతి మన భారతదేశానిది అని బిజెపి సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉప్పర్ పల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయ ఆవరణలో బిజెపి ముఖ్యనాయకులతో కలిసి ఆయన ఘనంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ...హిందుత్వ జీవన విధానంలో చెట్టు,పుట్ట,నది,పర్వతం ప్రతి ఒక్కదానికీ దైవత్వాన్ని ఇచ్చి కాపాడుకునే సాంప్రదాయం ఉందన్నారు.'వృక్షో రక్షతి రక్షితః'అంటే మనం వృక్షాలను రక్షిస్తే,ఆ వృక్షాలు మనల్ని రక్షిస్తాయనే వేదోక్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఉప్పర్ పల్లి పార్టీ ఆఫీసు ఆవరణలో తాము నాటిన అనేక మొక్కలు నేడు మహావృక్షాలుగా అవతరించాయని బొక్క బాల్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు.నాడు నాటిన ఆ చెట్లు నేడు ఎంతోమందికి పండ్లను,పూలను అందిస్తూ,పరిసర ప్రాంతాలకు స్వచ్ఛమైన గాలిని ఇస్తూ పర్యావరణాన్ని కాపాడుతుండటం మనకళ్ల ముందే కనిపిస్తోందని,అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.కేవలం ఫోటోల కోసం మొక్కలు నాటడం కాకుండా,నాటిన ప్రతి మొక్కను వృక్షంగా మార్చే వరకు బాధ్యతగా కాపాడటమే నిజమైన దేశభక్తి మరియు హిందూ ధర్మరక్షణ అని ఆయన నొక్కి చెప్పారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డితో పాటు విట్టల్,శ్రీకాంత్ రెడ్డి,పవన్ కుమార్,ప్రవీణ్,భోపాల్ ముదిరాజ్,తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడండి..

జిల్లా జడ్జి అపర్ణదేవి

**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)**ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని జిల్లా జడ్జి అపర్ణదేవి సూచించారు.రాజేంద్రనగర్ కోర్టు భవనాల సముదాయంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మొక్కలు వివిధ రకాల మొక్కలు నాటారు.ప్రజలందరూ తల ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్జిలు శ్రీనివాస్,సుచరిత,నర్మద,నరేష్,ఉదయ్ నాయక్, రత్నకుమారి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి,కార్యదర్శి నరసకార్యదర్శి అనితా రాణి,కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి,ఆషమ్



అలి,సునీత,నరేష్ గౌడ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లిలో ఘనంగా పర్యావరణ దినోత్సవం..



**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)** పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత అని రాజేంద్రనగర్ బిజెపి పార్టీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అన్నారు.మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల విజయోత్సవాల సందర్భంగా,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో శివరాంపల్లి ప్రజాభవన్ వద్ద "ఏక్ పెడ్ మా కే నామ్" వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.అలాగే స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ పరిశుభ్రత,హరితాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,బండారి బాలకృష్ణ,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,విజయ్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చొరవ..

కిస్మత్పూర్ లో రూ.48లక్షలతో నీటి పైప్లైన్ పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**కిస్మత్పూర్,జూన్05(సూర్యరేఖ)** ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.కిస్మత్పూర్ సెక్షన్ పరిధిలోని శివాలయ టెంపుల్ నుండి హిమగిరినగర్ రోడ్ నెంబర్ 7 వరకు త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నూతన పైప్లైన్ పనులకు ఆయన హాజరై శంకుస్థాపన వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇకనుండి ఈ ప్రాంతంలో మంచినీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు నిరంతరం నాణ్యమైన నీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జలమండలి జిఎం లక్ష్మి,డీజీఎం జవహర్ అలీ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాటేదాన్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూన్05(సూర్యరేఖ)** పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.12సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బృందావన్ కాలనీలో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి నాయకులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రకృతిని రక్షిస్తే ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన ఈ ఉద్యమం,తమ తల్లిని గౌరవించటానికి ఒక మొక్కను నాటమని పౌరులను ప్రోత్సహిస్తుందన్నారు.ప్రకృతిని కూడా మన తల్లిని చూసుకున్నంత ప్రేమ,శ్రద్ధతో చూసుకోవాలని ఈ భావన ప్రోత్సహిస్తుందని,ప్రతి ఒక్కరి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,తమ వంతు బాధ్యతగా చేపట్టాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల భాస్కర్,సంతుగౌడ్,బొమ్మరాజు నరసింహ,శ్రీకాంత్ రెడ్డి,రమణ,రమేష్ రెడ్డి,శేఖర్,మజార్,కిరణ్,రాజ్ స్వామి,రామారావు,శంకర్ రెడ్డి,సానిటేషన్ సూపర్వైజర్ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713